## సాని కృష్ణమురళికి బెయిల్ మంజూరు

ప్రముఖ సినీ నటుడు పోసాని కృష్ణమురళికి నరసరావుపేట జిల్లా కోర్టు బెయిల్ మంజూరు చేసింది. రూ. 10 వేల చొప్పున ఇద్దరు వ్యక్తుల పూచీకత్తుపై పోసానికి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దర్యాప్తులో భాగంగా ఆయనను ఈరోజు నరసరావుపేట కోర్టులో హాజరుపరిచారు.గత ఏడాది నవంబరులో నరసరావుపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.

# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

## 'డ్రాగన్'కి తగ్గని వసూళ్లు...

ప్రదీప్ రంగనాథన్, కయాదు లోహార్, అనుపమ పరమేశ్వరన్ ప్రధానమైన పాత్రలను పోషించిన 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' సినిమా ఫిబ్రవరి 21వ తేదీన విడుదలైంది. తెలుగు, తమిళ భాషల్లో థియేటర్లకు వచ్చిన ఈ సినిమాకి అశ్వత్ మారిముత్తు దర్శకత్వం వహించాడు. కామెడీ డ్రామాగా రూపొందిన ఈ సినిమాకి లియోన్ జేమ్స్ సంగీతాన్ని అందించాడు.

సూర్యాపేట | మంగళవారం | 11-03-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 22 | పేజీలు: 4 | వెల: రూ.1/-

# ఫార్ములా ఈ రేసింగ్ కేసు లొట్టపీసు కేసే..

- ఫార్ములా ఈ రేసింగ్ కేసులో ఈ నెల 17న నాకు నోటీసులు ఇస్తారు
- 16వ తేదీన బడ్జెట్‌ను ప్రవేశపెట్టి ఆ తర్వాత నోటీసులు ఇస్తారన్న కేటీఆర్
- ఫార్ములా ఈ రేసింగ్ కేసు ముమ్మాటికీ లొట్టపీసు కేసేనని వ్యాఖ్య
- తెలంగాణలో త్వరలో ఉప ఎన్నికలు రాబోతున్నాయని జోస్యం

**- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



హైదరాబాద్,మార్చి10,(నిజం చెపుతాం) ఫార్ములా ఈ రేసింగ్ కేసులో తనకు మళ్లీ నోటీసులు పంపిస్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జోస్యం చెప్పారు. ఈ నెల 16వ తేదీన అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టి, 17న తనకు నోటీసులు ఇస్తారని ఆయన అన్నారు. తనను విచారణకు పిలిచి నాటకాలు ఆడే అవకాశముందని, ఫార్ములా రేసింగ్ కేసు ముమ్మాటికీ లొట్టపీసు కేసే అన్నారు.ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కేటీఆర్ మాట్లాడుతూ, ఫార్ములా ఈ రేసింగ్ పోటీలకు రూ. 45 కోట్లు ఖర్చు చేస్తే తప్పు అని చెప్పారని, మరి అందాల పోటీలకు రూ.200 కోట్లు ఎలా ఖర్చు చేస్తున్నారని ప్రశ్నించారు.మిస్ వరల్డ్ పోటీలతో రాష్ట్రానికి జరిగే లాభమేమిటని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒలింపిక్స్ పెడతానని చెబుతున్నారని, అందుకు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు.తెలంగాణలో త్వరలో ఉప ఎన్నికలు రాబోతున్నాయని కేటీఆర్ జోస్యం చెప్పారు. ఉప ఎన్నికలు రాబోతున్నందునే ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉన్నట్లు చెప్పారు. ఉన్న బలంతోనే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు చెప్పారు. అప్పుల విషయంలో రేవంత్ రెడ్డి పదేపదే అబద్ధాలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్ సమావేశాలు అబద్ధాలు, బుకాయింపులతో సాగుతున్నాయని అన్నారు.

# కేసీఆర్‌ను విమర్శించేందుకు ముఖ్యమంత్రి స్థాయి సరిపోదా?

- బీఆర్ఎస్ ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే సమస్య వచ్చి ఉండేది కాదన్న ముఖ్యమంత్రి
- పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏం మాట్లాడుతున్నారో తెలియదన్న ముఖ్యమంత్రి



హైదరాబాద్,మార్చి10,(నిజం చెపుతాం) తెలంగాణలో బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రాజెక్టులు పూర్తయి ఉంటే, ప్రస్తుతం నీటి విషయమై ఆంధ్రప్రదేశ్‌తో సమస్యలు తలెత్తేవి కావని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే కేసీఆర్‌ను గద్దె దించి తాము అధికారంలోకి వచ్చామని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్‌ను విమర్శించేందుకు ముఖ్యమంత్రి స్థాయి సరిపోదా అని ఆయన ప్రశ్నించారు.మంద కృష్ణ మాదిగ అంటే తనకు గౌరవం ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. అయితే, పోటీ పరీక్షల ఫలితాలకు, రిజర్వేషన్లకు ఎటువంటి సంబంధం లేదని ఆయన తేల్చి చెప్పారు. మంద కృష్ణ మాదిగ బీజేపీ నాయకుడిలా మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. గతంలో ఎప్పుడో విడుదలైన నోటిఫికేషన్లకు ఎస్సీ వర్గీకరణ అంశం వర్తించదని గుర్తించాలని సూచించారు. ఏదైనా చేయాలని చూస్తే న్యాయపరమైన చిక్కులు వస్తాయని ఆయన హెచ్చరించారు.పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏం మాట్లాడుతున్నారో తనకు తెలియదని ముఖ్యమంత్రి అన్నారు. కేటీఆర్, కిషన్ రెడ్డి కలిసి తిరుగుతున్నారని ఆయన ఆరోపించారు. ప్రాజెక్టులకు బడ్జెట్‌లో పరిమితమైన కేటాయింపులు ఉంటాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వాన్ని నిధులు అడుగుతున్నట్లు ఆయన తెలిపారు.

# అనర్హులకు ఇళ్లు మంజూరు చేస్తే రద్దు చేస్తాం

- దరఖాస్తుల నుండి అర్హులైన వారిని ఎంపిక చేసే ప్రక్రియ చేపట్టాలని సూచన
- ఫిర్యాదులు వస్తే క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలన్న మంత్రి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



హైదరాబాద్,మార్చి10,(నిజం చెపుతాం) ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. అనర్హులకు ఇళ్లు మంజూరైనట్లు గుర్తిస్తే, నిర్మాణం ఏ దశలో ఉన్నా వాటిని రద్దు చేస్తామని స్పష్టం చేశారు. ఈ మేరకు ఇందిరమ్మ ఇళ్ల పథకంపై ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల కోసం గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించాలని సూచించారు. జనవరి మూడో వారంలో నిర్వహించిన గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తుల నుండి అర్హులను ఎంపిక చేసే ప్రక్రియను చేపట్టాలని అన్నారు. అర్హులైన వారికి ఇళ్లను కేటాయించడంలో పకడ్బందీగా వ్యవహరించాలని ఆయన అధికారులకు సూచించారు.

# ప్రణయ్ హత్య కేసులో సంచలన తీర్పు

**- ఏ-2 సుభాష్ శర్మకు ఉరిశిక్ష... - 6గురికి జీవిత ఖైదు**



మార్చి10,(నిజం చెపుతాం) తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన ప్రణయ్ పరువు హత్య కేసులో తుది తీర్పు వెల్లడించింది. ఈ హత్య కేసులో ఏ-2 సుభాష్ శర్మకు ఉరిశిక్ష విధిస్తూ సంచలన తీర్పు వెల్లడించింది. మిగిలిన నిందితులు అందరికీ జీవిత ఖైదు విధిస్తూ నల్గొండలోని రెండవ అదనపు సెషన్స్ ఎస్సీ,ఎస్టీ కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. మిగిలిన నల్గొండ జిల్లాలో అమృత అనే యువతిని ప్రేమించి పెళ్లి చేసుకున్నందుకు ప్రణయ్ అనే దళిత యువకుడు దారుణ హత్యకు గురయ్యారు. 2018లో అమృత, ప్రణయ్‌లు ప్రేమ వివాహం చేసుకున్నారు. అనంతరం అమృత గర్భం దాల్చింది. 2018 సెప్టెంబర్ 14న మిర్యాలగూడలో అమృతను వైద్య పరీక్షల నిమిత్తం ఆస్పత్రికి తీసుకెళ్లి ఇంటికి వస్తుండగా ప్రణయ్‌ను దారుణంగా హత్య చేశారు. అయితే విచారణలో అమృత తండ్రి మారుతీరావు సుపారీ గ్యాంగ్‌తో ప్రణయ్‌ను హత్య చేయించారు. ఈ పరువు హత్య కేసు అప్పట్లో తీవ్ర సంచలనంగా మారింది. ఈ కేసులో ప్రణయ్ తండ్రి బాలస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు 8 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు.



# అధికారాన్ని అడ్డుపెట్టుకొని భూకబ్జాలకు పాల్పడుతున్నారు

- హైడ్రా నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదులు
- రహదారులు, పార్కులను ఆక్రమించుకుంటున్నారని ఫిర్యాదు
- పాత లేఅవుట్లను చెరిపేసి పొలాలుగా సాగు చేస్తున్నారని ఫిర్యాదులు

హైదరాబాద్,మార్చి10,(నిజం చెపుతాం) హైదరాబాద్‌లో అధికారాన్ని ఉపయోగించి కొందరు నాయకులు భూ కబ్జాలకు పాల్పడుతున్నారని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు పలువురు ఫిర్యాదు చేశారు. సోమవారం హైడ్రా నిర్వహించిన ప్రజావాణిలో నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు లేఅవుట్లలో రహదారుల కబ్జాలు, పార్కుల ఆక్రమణలపై ఫిర్యాదులు చేశారు. మొత్తం 63 ఫిర్యాదులు అందాయి. తుర్కయాంజాల్, ప్రతాపసింగారం, బోడుప్పల్ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిశీలించాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు.అధికారాన్ని అడ్డుపెట్టుకొని మాజీ మున్సిపల్ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు కబ్జాలకు పాల్పడుతున్నారని వివిధ ప్రాంతాల ప్రజలు ఫిర్యాదు చేశారు.

# తెలంగాణకు నిధుల కోసం అవసరమైతే ధర్నా చేస్తాం

- రాష్ట్రానికి నిధులు రాకూడదని బీఆర్ఎస్ చూస్తోందని విమర్శ
- రాష్ట్ర అభివృద్ధి, నిధులపై చర్చకు సిద్ధమన్న రేవంత్ రెడ్డి
- కిషన్ రెడ్డి చర్చకు సిద్ధం కావాలన్న ముఖ్యమంత్రి



హైదరాబాద్,మార్చి10,(నిజం చెపుతాం) తెలంగాణకు నిధుల విషయంలో అవసరమైతే, సందర్భం వస్తే ఢిల్లీలో ధర్నా చేస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రానికి నిధులు రాకూడదని బీఆర్ఎస్ చూస్తోందని ఆరోపించారు. సీఎల్పీలో ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, నిధులపై తాము చర్చకు సిద్ధమని చెప్పారు.

# కాంగ్రెస్‌తో సహా ఎవరితోనూ పొత్తు ఉండదు

- తమ పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందన్న ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి
- పొత్తులపై ఏ పార్టీతో చర్చలు జరపలేదని వెల్లడి
- ఆమ్ ఆద్మీ పార్టీకి రాజకీయాలు అంటే సేవ అన్న అతిశీ



గుజరాత్, గోవా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో సహా ఏ పార్టీతోనూ పొత్తు ఉండదని, తమ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని ఆమ్ ఆద్మీ పార్టీ నేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అతిశీ స్పష్టం చేశారు. ఏ పార్టీతోనూ పొత్తులపై చర్చలు జరపలేదని ఆమె తేల్చి చెప్పారు. ఆమె గోవాలో మీడియాతో మాట్లాడుతూ, గోవా, గుజరాత్‌లలో తాము సొంతంగా పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నామని వెల్లడించారు. కూటమిగా పోటీ చేయడంపై ఇప్పటి వరకు ఎవరితోనూ చర్చించలేదన్నారు.




# శ్రీ చైతన్య కళాశాలల్లో ఐటీ దాడులు..

- దేశవ్యాప్తంగా శ్రీ చైతన్య కళాశాలల్లో ఐటీ సోదాలు- పన్ను ఎగవేత ఆరోపణలపై తనిఖీలు- నగదు లావాదేవీలపై ఐటీ శాఖ దృష్టి- ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు ఇతర నగరాల్లో సోదాలు రేపటి వరకు కొనసాగనున్న తనిఖీలు

హైదరాబాద్,మార్చి10,(నిజం చెపుతాం)దేశవ్యాప్తంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు విస్తృత తనిఖీలు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు ఢిల్లీ, ముంబై, పూణే, బెంగళూరు నగరాల్లోని శ్రీ చైతన్య కళాశాలల శాఖల్లో ఏకకాలంలో ఈ సోదాలు కొనసాగుతున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఈ విద్యాసంస్థల్లో అక్రమ లావాదేవీలు జరిగినట్లు ఆరోపణలు రావడంతో ఐటీ అధికారులు ఈ తనిఖీలు చేపట్టారు. విద్యార్థుల నుంచి నగదు రూపంలో ఫీజులు వసూలు చేసి పన్ను ఎగవేతకు పాల్పడినట్లు శ్రీ చైతన్య విద్యా సంస్థలపై అభియోగాలు ఉన్నాయి.

# జనసేన ఆవిర్భావ సభకు ప్రజల్ని గడపగడపకు వెళ్లి ఆహ్వానించండి...




కాకినాడ జిల్లా జగ్గంపేట నిజం బ్యూరో ( రామరాజు) మార్చ్ 10 :ఈనెల 14న పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ గ్రామంలో జరిగే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభ కార్యక్రమానికి జగ్గంపేట నియోజకవర్గం నుంచి భారీగా హాజరు అవ్వాలని తుమ్మలపల్లి రమేష్ ఆదేశించడం జరిగింది. గత 12 సంవత్సరాల నుంచి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ఈరోజు సంబరాలకు సిద్ధమైన పిఠాపురం ఆవిర్భావ సభ కి నియోజకవర్గ వ్యాప్తంగా తరలి రావాలని తుమ్మలపల్లి రమేష్ తెలియజేయడం జరిగింది. ప్రతి గ్రామం లో ఆ గ్రామం జనసేన నాయకులు ఆయా గ్రామంలో ప్రతి గడపకు వెళ్లి ప్రజలను ఈ సంబరాలకు ఆహ్వానించవలసిందిగా తెలియజేయడం జరిగింది. అలాగే ప్రతి గ్రామం నుంచి పిఠాపురం ఆవిర్భావ సభకు వెళ్లడానికి తుమ్మలపల్లి రమేష్ వాహనాలని ఏర్పాటు చేస్తున్నారు. కావున ఎంతమంది వస్తారు అనేది తుమ్మలపల్లి రమేష్ కి ముందుగా తెలియజేస్తే వారు వాహనాలను ఏర్పాటు చేస్తారు.

# గ్రామస్థాయి నుండి కాంగ్రెస్ పార్టీ బలోపేతం




మచిలీపట్నం,మార్చి10,నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో రాబోయేకాలంలో గ్రామస్థాయి నుండి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు కృష్ణా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.కృష్ణ పేర్కొన్నారు.సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో పార్టీ నిర్ణయాత్మకంగా ఎదిగేందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అన్ని విధాలుగా ప్రయత్నాలు చేపట్టిందని చెప్పారు.అందుకే క్షేత్ర స్థాయి నుండి పార్టీ లో పలు మార్పులు చేపట్టినట్లు వివరించారు.సమర్థులైన వ్యక్తులని పార్టీ నాయకత్వం గుర్తించి వారికి సముచితమైన పదవులు ఇచ్చి గౌరవిస్తోందని అన్నారు.పార్టీని నమ్మి నిజాయితీగా పనిచేస్తున్న వారికి పార్టీ గౌరవిస్తుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకుడు అబ్దుల్ మతీన్ ను బందరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా నియమిస్తున్నట్లు ప్రకటించారు.అలాగే రూరల్ అధ్యక్షుడిగా బాల నాగేశ్వర రావు ను నియమించారు.ఇద్దరికీ నియామక పత్రాలు అందచేసారు.ఈ కార్యక్రమంలో కోడమంచలి చంద్రశేఖర్, పేరి శెట్టి నాగరాజు,చిలుకోటి ప్రసాద్,సయ్యద్ నూరుద్దీన్,నల్లబ్రోలు సామ్యూల్,పొట్లూరు అమ్మాజీ,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను అడ్డుకోవటం సరికాదు



మచిలీపట్నం,మార్చి10, నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో మచిలీపట్నంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వైసిపి నాయకులు అడ్డుకోవటానికి ప్రయత్నిస్తున్నారని టిడిపి నాయకులు ఆరోపించారు.పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ ఇలియాస్ పాషా మాట్లాడుతూ బందరులో పారిశుధ్యం అభివృద్ధికి మంత్రి కొల్లురవీంద్ర ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు.అందులో భాగంగానే డ్రెయినేజీ వ్యవస్థ ను అభివృద్ధి చేపని చేపట్టారని చెప్పారు.పట్టణంలో డ్రైనేజీలు ఆక్రమణల తో వున్నాయని,దీని కారణంగా చిన్నపాటి వర్షానికి సైతం రోడ్లు మునిగిపోతున్నాయని అన్నారు.అందుకనే ఆక్రమణల తొలగింపు చేపట్టారని తెలిపారు.దీని కారణంగా కొంతమంది చిరువ్యాపారస్తులు నష్టపోతారని వారిని ఆదుకోవటం జరుగుతుందని అన్నారు.కానీ వైసిపి పార్టీ నాయకులు అభివృద్ధిని అడ్డుకోవటానికి ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు.2014-19 లో అధికారంలో ఉన్నప్పుడు డ్రెయినేజీ వ్యవస్థను మెరుగు పరచడానికి కొల్లురవీంద్ర ప్రయత్నాలు చేపట్టారని,కానీ తరువాత అధికారంలోకి వచ్చిన వైసిపి దానిని పట్టించుకోలేదని విమర్శించారు.130 చోట్ల డ్రైనేజీలు కలకుండా చేసిన ఘనత వైసిపి దని ఎద్దేవా చేశారు.వర్షా కాలంలో రహదారుల పరిస్థితి ఏ విధంగా వుంటుందో ప్రజలకు తెలిసిందేనని,రాబోయే కాలంలో అటువంటి ఇబ్బందులు లేకుండా చూడటానికి మంత్రి కొల్లు రవీంద్ర గట్టి పట్టుదలతో వున్నారని అన్నారు.అందుకే పట్టణాన్ని సుందరీకరణ చేసేందుకు పనులు చేపట్టినట్లు తెలిపారు.ఈ సమావేశంలో కార్పొరేటర్లు సుధాకర్,అనిత,పార్టీ నాయకులు పల్లపోతు సుబ్రహ్మణ్యం,వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# మీడియాతో మాట్లాడిన మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని..

## - వేసవికాలం రిత్యా ప్రజలందరూ మంచినీటిని పొదుపుగా వాడుకోవాలి



చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మార్చి:10 చిలకలూరిపేట పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నాడు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలకలూరిపేటకు సంబంధించి 52 ఎకరాల్లో ఉన్న రెండూ మంచినీటి చెరువులో కూడా మంచినీరు ఉన్నప్పటికీ వేసవికాలం రిత్యా ప్రజలందరూ మంచినీటిని పొదుపుగా వాడుకోవాలి. అయితే ఈ వేసవకాలం పట్టణ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఈ వేసవి కాలంలో నీరు అందించే విధంగా మన స్థానిక ఎమ్మెల్యే పుల్లారావు కృషి చేస్తున్నారు అన్నారు.పట్టణంలో నీరు వృధా కాకుండా అంటే లీకులు లేకుండా ఎక్కడైనా లీకులు ఉంటే వాటిని అక్కడికక్కడే లీకులు సమస్యలను పరిష్కరించి వాటిని అరికట్టడం జరిగినది.ఈ సందర్భంగా సిబ్బందిని చైర్మన్ అభినందించారు.

### 120 మైక్రాన్లు కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్ వాడకూడదు...

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ సంబంధంగా ప్లాస్టిక్ నిషేధం పై తగు చర్యలు తీసుకుంది.నెలలో మూడో శనివారం ఈ ప్లాస్టిక్ గురించి ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేసి వాటిని అరికట్టాలి అని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.120 మైక్రాన్లు సంబంధించి దానికన్నా తక్కువ పరిమాణం కలిగి ఉన్న ప్లాస్టిక్ ని వాడకూడదు. అని ఏదైనా ప్లాస్టిక్ ఒకసారి ఉపయోగించే అంటే కూరగాయలు తీసుకువెయ్యటం ఏవైనా సరుకులు తీసుకెళ్లే 120 మైక్రాన్లు కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్ వాడకూడదు.వాటిని ఒక్కసారి ఉపయోగించె వాటిని అసలు వాడకూడదు. ఈ విషయంలో వర్తకులు పట్టిన ప్రజలు సహకరించాలి అని కోరారు. ఈ ప్లాస్టిక్ ఉపయోగించడం ప్రజలు అనేక వ్యాధులు బారిన పడతారని ముఖ్యంగా క్యాన్సర్ వ్యాధి వచ్చే సూచనలు ఉన్నాయన్నారు. భావితరాల వాళ్ళ భవిష్యత్తు బంగారంగా ఉండాలంటే మనం ఇప్పటినుండి ఈ ప్లాస్టిక్ పై వాడకం తగ్గిస్తే చాలా చక్కగా ఉంటుందని తెలిపారు.అంతరం జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో చిలకలూరిపేట మున్సిపాలిటీ పట్టణ ప్రజలు 90% టాక్స్ చెల్లిస్తారని ఆయన అన్నారు. ఈ సంవత్సరం కూడా పట్టణ ప్రజలు సకాలంలో టాక్స్ చెల్లించి మున్సిపల్ అభివృద్ధి తోడ్పడాలి అని ఆయన కోరారు.

### ఇఫ్తార్ విందు కు సహకరించిన ముస్లిం పెద్దలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు..

మార్చి నెల రంజాన్ మాసం కావడంతో చిలకలూరిపేట పట్నంలో నా ఆధ్వర్యంలో పలుచోట్ల ఇఫ్తార్ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఈ ఇఫ్తార్ సహకరించిన ముస్లిం పెద్దలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఇఫ్తార్ విందు సమయంలో చిలకలూరిపేట పట్టణంలోని పలు ప్రాంతాలలో పురుషోత్తపట్నం సుభాని నగర్ ఎన్టీఆర్ నగర్ గుర్రాల చావడి మొదలగు ముస్లింలు ఉన్న ప్రాంతాలలో కొన్ని సమస్యలు ఆయా ప్రాంతం వాళ్ళు తెలిపారని తెలిపారు. ముస్లింల మైనార్టీ అన్ని సమస్యలను వినతిపత్ర రూపంలో ఎమ్మెల్యే పుల్లారావు కి పట్టణ అధ్యక్షులు మైనార్టీ అధ్యక్షులు మేమందరము కలిసి వినత పత్రం అందించి ఆ సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో టిడిపి అధ్యక్షులు పటాన్ సమ్మద్ ఖాన్, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జానీ భాష,పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు అల్లా బక్షు, టిడిపి మైనార్టీ సెల్ జిల్లా నాయకులు అబ్దుల్ మజీద్, రసూల్, ముల్లా కరిముల్లా, సర్దార్, సుభాని,టిడిపి నాయకులు షేక్ అజారుద్దీన్, బీడింగ్ కరిముల్లా, షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు నిందితులు అరెస్టు

## - ఆరున్నర లక్షలకు పైగా విలువైన సొత్తు స్వాధీనం



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) మార్చి 10: -ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి వారు మూడు పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగిలించిన 78 గ్రాముల బంగారు ఆభరణాలు, ఒక హీరో సిడి డీలక్స్ మోటార్ సైకిల్తో పాటు సుమారు ఆరున్నర లక్షలు విలువ చేసే చోరీ సొత్తును కాకినాడ ఇంద్రపాలెం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ చోరీకి సంబంధించిన ఘటనపై కాకినాడ డిఎస్పి మనీష్ దేవరాజ్ పాటిల్ సోమవారం ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్లో విలేకరులతో సమావేశం నిర్వహించి సంబదిత వివరాలను వెల్లడించారు. కాకినాడ రూరల్ తూరంగి సత్య దేవ నగర్ ప్రాంతానికి చెందిన గంపల సతీష్, కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామానికి చెందిన పట్టిం వరప్రసాద్ అనే ఇద్దరు అనుమానితుల్ని అదుపులో తీసుకొని విచారించగా వారు ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్లో రెండు దొంగతనాలు కేసుల్లోనూ, కరప, కాకినాడ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో జరిగిన దొంగతనం కేసుల్లో నిందితులుగా ఉన్నట్టు వెల్లడైందన్నారు. వీరిని కాకినాడ రూరల్ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న బంగారు గొలుసు దొంగతనాలు, మెడలో బంగారు గొలుసులను దొంగిలించే వారిని పట్టుకునే చర్యలో భాగంగా చేస్తున్న తనిఖీల్లో సోమవారం ఉదయం కాకినాడ రూరల్ మండలంలోని ఇంద్రపాలెం గ్రామంలో ఉన్న మునలమ్మ తల్లి గుడికి సమీపంలో ఇంద్రపాలెం ఎస్సై ఎం వీరబాబు వారి సిబ్బంది సహకారంతో వీరిని పట్టుకున్నామన్నారు. వారిని అదుపులో తీసుకొని పలు ప్రశ్నలు సంధించగా జరిగిన విషయాలను వారు చేసిన దొంగతనాలను బహిర్గత పరిచారని కాకినాడ డీఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్ చెప్పారు. నిందితులు గంపల సతీష్, పట్టెం వరప్రసాద్లను కోర్టులో హాజరు పరచగా వారికి రిమాండ్ విధించినట్లు డిఎస్పి వెల్లడించారు. విలేకరుల సమావేశంలో కాకినాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డిఎస్ చైతన్యకృష్ణ, కాకినాడ క్రైమ్ సీఐ వి కృష్ణ, ఇంద్రపాలెం ఎస్సై ఎం వీరబాబు, ఏఎస్ఐలు గోవిందు, పుల్లయ్య, పీసీలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని ధర్నా...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు)మార్చి 10: -అంగన్వాడీలకు కనీస వేతనాలు చెల్లించాలని విజయవాడలో జరిగే శాంతియుత ధర్నాకు బయలుదేరిన అంగన్వాడీలను తుని, సామర్లకోట ప్రాంతాలలో పోలీసులు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కచేరిపేట సుందరయ్య భవన్ నుండి ర్యాలీగా బయలుదేరి కాకినాడ కలెక్టరేట్కి చేరుకుని ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి, శంఖవరం రాజేశ్వరి, పిఠాపురం గంగాభవానిలు మాట్లాడుతూ చారిత్రక 42 రోజుల అంగన్వాడీల సమ్మె సందర్భంగా శిబిరాల వద్దకు వచ్చి కూటమి ప్రభుత్వం రాగానే అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి పది నెలలు గడుస్తున్నా జీతాలు పెంచకపోవడాన్ని అంగన్వాడీలు తప్పుపట్టారు. బ్రతికుండగా వేతనాలు పెంచకుండా, చనిపోయాక మట్టిఖర్చులు 20 వేలు ఇస్తామని అంగీకరించి, 15 వేలే చెల్లించేలా జీవో ఇచ్చినందుకు కూటమి నేతలు సిగ్గుపడాలన్నారు. సుప్రీంకోర్టు చెప్పినట్లు అంగన్వాడీలకు గ్రాడ్యుటి చట్టాన్ని అమలు చేయకుండా, రిటైర్మెంట్ బెనిఫిట్ ప్రకటించి చేతులు దులుపుకుంటామంటే ఒప్పుకునేదిలేదన్నారు. సెంటర్ అద్దెలు, వంట ఖర్చులు నెలల తరబడి బకాయిలు పెడితే ఇచ్చే 11వేల వేతనం వీటికే సరిపోతుండగా, కుంటుంబాలను ఎలా పోషించుకోవలని ప్రశ్నించారు. తక్షణం అంగన్వాడీలకు కనీస వేతనం 26వేలు చెల్లించాలని, మొబైల్ యాప్ పని భారాన్ని తగ్గించాలని, సుప్రీంకోర్టు చెప్పినట్లుగా గ్రాడ్యుటి చట్టాన్ని అమలు చేయాలని, మినిట్స్ లో అంగీకరించిన అంశాలన్నిటికీ జీవోలు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, కోశాధికారి మలకా రమణ, నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు, వర్కింగ్ కమిటీ సభ్యులు మెడిశెట్టి వెంకటరమణ, అంగన్వాడీలు సత్యవతి, వీరవేణి, నారాయణమ్మ, వెంకటలక్ష్మి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# అన్నా క్యాంటీన్ లో అన్నదానం...

## - ఈ వారం అన్న క్యాంటీన్ దాత నాలుగోసారి ఆర్థిక సహాయం అందించిన గండేపల్లి మండలం టిడిపి అధ్యక్షులు పోతుల మోహన్ రావు

కాకినాడ జిల్లా జగ్గంపేట నిజం బ్యూరో ( రామరాజు) మార్చి 10:స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత మూడు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు ఈ వారం గండేపల్లి మండలం సింగరంపాలెం గ్రామానికి గండేపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహనరావు నాలుగో సారి ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్ ను పోతుల మోహన్ రావు ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ముందుగా టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చాలని తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ స్ఫూర్తితో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ జగ్గంపేటలో గత మూడు సంవత్సరాలుగా దాతల సహకారంతో అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని మా ఆర్థిక సాయంతో 500 మందికి అన్నదానం నిర్వహించామని ప్రభుత్వం జగ్గంపేటలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసే వరకు దాతల సహకారంతో కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లం రెడ్డి రామకృష్ణ, మారిశెట్టి రాధా,



కంటిపూడి రామారావు, బద్ది సురేష్, సుబ్బయ్యమ్మపేట మాజీ సర్పంచ్ బోండా శ్రీను, దేగల సత్తిబాబు, గద్దె మారుతి, కోడూరి రమేష్, గారపాటి సత్తిబాబు, ఎండి కాజా, మారిశెట్టి గంగ తదితరులు పాల్గొన్నారు.

## మరణం లోను జీవించిన వరలక్ష్మి ... బాపట్ల ఎమ్మెల్యే



బాపట్ల (నిజం చెపుతాం )అవయవ దానం పై అవగాహనతో ముగ్గురి ప్రాణాలు నిలబెట్టిన వరలక్ష్మి మరణం లోను జీవించే ఉంటారని, అటువంటి మహిళ బాపట్ల ప్రాంత వాసి కావటం గర్వకారణం గా ఉ ందని శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. బ్రెయిన్ డెడ్ అయిన బాపట్ల వివేకానంద కాలనీకి చెందిన మహిళ కొపనాతి వరలక్ష్మి మృత్యువుతో పోరాడి బతికే అవకాశం లేని విషాదకరమైన సమయంలో వరలక్ష్మి కుటుంబం తీసుకున్న సాహసోపేతమైన అవయవదానం ముగ్గురి ప్రాణాలు నిలబెట్టడం ఎంతో సంతోషంగా ఉన్నా, వరలక్ష్మి కన్నుమూయటం కలచి వేస్తుందని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు అన్నారు. అచేతనావస్థలో ఉన్నా మరొకరి ప్రాణాలు నిలబెట్టగలిగితే అంతకంటే గొప్ప విషయం మరొకటి ఉండదన్నారు. చనిపోయినా మరొకరిలో జీవించే వరాన్ని ప్రసాదించటం కొద్ది మందికి మాత్రమే అటువంటి అవకాశం దక్కుతుందన్నారు. మరణం నుంచి జననంలోకి వచ్చి ఎందరికో పునర్జన్మనివ్వటం ఒక మహా సంకల్పంగా నిలిచిపోతుందని నరేంద్ర వర్మ అన్నారు. ఇటువంటి మహా దానమైన అవయవదానంలో వరలక్ష్మి కుటుంబం తీసుకున్న ఈ నిర్ణయం ప్రతి ఒక్కరిలో స్ఫూర్తి నింపాలని అన్నారు. అవయవ దానం పై అవగాహనపెరగాలన్నారు.

## బాదం క్లినికల్ ల్యాబ్లో నూతన ఇఎన్టి ఎండోస్కోపి, ఇసిజి ప్రారంభం...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) మార్చి 10: డాక్టర్ బాదం బాలకృష్ణ క్లినికల్ ల్యాబ్లో 5 లక్షల 40 వేల రూపాయల వ్యయం విలువచేసే ఇఎన్టి ఇండోస్కోపి, ఇసిజిలను పాస్టర్ ఎండి రాజు ప్రారంభించారు. సోమవారం ల్యాబ్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాజు మాట్లాడుతూ వివిధ వర్గాల ప్రజలకు అందుబాటులో ఎటువంటి లాభాపేక్ష లేకుండా డాక్టర్ బాదం బాలకృష్ణ ల్యాబ్నకు గ్రేస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అధినేత ముదునూరు కుమార్ రాజు విరాళంగా ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. బాదం ఇటువంటి సేవా కార్యక్రమాల్లో నిరంతరం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాదం బాలకృష్ణతో పాటు దాత ముదునూరు కుమార్ రాజు జ్యోతి దంపతులు, ఆర్వీ రమణమూర్తి, ఎం విశ్వేశ్వరరావు, ఎం సుభాష్ డాక్టర్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి



చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మార్చి: 10 చి ల క లూ రి పే ట నియోజకవర్గం, గణపవరం గ్రామంలో, బొడ్డాయి సెంటర్ నందు నూతనంగా ఏర్పాటుచేసిన వాయులింగం విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి హాజరై, కమిటీ వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజల్లో పాల్గొని, స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించిన మాజీ మంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వలేటి హిమవంతరావు, గంగా శ్రీనివాసరావు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## భారత సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కాకినాడ రాక...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) మార్చి 10:- కాకినాడ జిల్లా పర్యటన నిమిత్తం సోమవారం కాకినాడకు విచ్చేసిన భారత సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వీ.రమణకు జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జిల్లా ఎస్పీ జీ.బిందు మాధవ్, జిల్లా నాల్గోవ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ నిరుపమ, ఏఎస్పీ మానిష్ పాటిల్ దేవరాజ్, కాకినాడ ఆర్డీవో ఎస్.మల్లి బాబు పుష్పగుచ్చాలు, పూల మొక్కలు అందించి సాదర స్వాగతం పలికారు. జస్టిస్ ఎన్.వీ.రమణ మంగళవారం ఉదయం 9 గంటలకు అన్నవరం సత్యనారాయణ స్వామిని దర్శించుకొనున్నారు. అనంతరం ఆయన అక్కడి నుంచి తిరిగి రాజమండ్రి విమానాశ్రయానికి చేరుకుని హైదరాబాద్ కు పైనమవుతారు.

# పీజీఆర్ఎస్ కార్యక్రమానికి 594 అర్జీలు...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు)మార్చి 10: ప్రతివారం ప్రజల నుంచి అందుతున్న వినతులకు అధిక ప్రాధాన్యతనిచ్చి సానుకూల దృక్పథంతో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం(పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ. సత్యనారాయణబీ పాడా పి.డి శ్రీధర్, కేఎస్ఈజెడ్ ఎస్డీసీ కెవీ.రామలక్ష్మి, సీపీవో పీ.త్రినాథ్ ఇతర అధికారులతో కలిసి హాజరై, కాకినాడ జిల్లా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, ఆక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన మొత్తం 594 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులు ఎప్పటికప్పుడు పురస్కారింబడాలన్నారు. ఈ వినతులకు అధిక ప్రాధాన్యతనిచ్చి సానుకూల దృక్పథంతో పరిష్కరానికి కృషి చేయాలన్నారు. వివిధ శాఖల్లో నమోదైన అర్జీలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అర్జీదారుని సమస్యకు తగిన పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్లో నమోదు చేయాలన్నారు



జాయింట్ కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేటలో యువత పోరు' పోస్టర్లు ఆవిష్కరణ



చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్)మార్చి: 10 చిలకలూరిపేట : విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ ఈనెల 12వ తేదీన నర్సరావుపేట లో వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో 'యువత పోరు'వైసీపీ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పోస్టర్లు ఆవిష్కరించిన మాజీ మంత్రి వర్యులు విడదల రజిని ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూకూటమి ప్రభుత్వంలో మోసపోతున్న విద్యార్థులు, యువతకు తోడుగా వైఎస్ఆర్సీపీ నిలుస్తుంది. ఈనెల 12వ తేదీ ఉదయం 10 గంటలకు నర్సరావుపేట లోని వైస్సార్సీపీ జిల్లా కార్యాలయం నుంచి 'యువత పోరు' ర్యాలీ ప్రారంభం అయ్యి కలెక్టరేట్కు చేరుకుని జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేస్తాం. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ ప్రభుత్వం చేస్తున్న మోసంపై గళం విప్పుదాంరాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి కూటమి ప్రభుత్వం ఏర్పడి 9 నెలలైంది. ఇప్పటి వరకు ఒక్క హామీని కూడా అమలు చేయలేదు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లోనూ సరైన కేటాయింపులు చేయలేదు. చంద్రబాబు రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసం చేశారు. వైయస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని తెచ్చారు. ఈ పథకం ద్వారా ఎంతో మంది పేదలు ఉన్నత చదువులు అభ్యసించారు. డాక్టర్లు, ఇంజినీర్లుగా స్థిరపడ్డారు. వైయస్ జగన్ సీఎం అయ్యాక మరో అడుగు ముందుకు వేసి వసతిదీవెన పథకం కింద హాస్టల్ ఖర్చులు అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఫీజు రీయింబర్స్మెంట్ పథకానికి తూట్లు పొడుస్తోంది. తక్షణం రూ.4,600 కోట్ల బకాయిలు చెల్లించాలి. ఫీజుల కోసం కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నారు. ఎన్నికల్లో రూ.3 వేల నిరుద్యోగ భృతి, 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ బడ్జెట్లో ఎక్కడా దీని ప్రస్తావన లేదు. వైయస్ జగన్ పాలనలో 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుడితే ఈ ప్రభుత్వం వాటిని ప్రైవేట్ పరం చేయడానికి సిద్ధమవుతోంది. కూటమి ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ చేస్తున్న 'యువత పోరు'లో అందరూ భాగస్వాములు కావాలి. 'యువత పోరు'లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, విద్యార్థులు, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున తరలిరావాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమం లో యువజన విభాగం పల్నాడు జిల్లా అధ్యక్షులు కందుల శ్రీకాంత్, నాదెండ్ల జడ్పీటీసీ కాట్రగడ్డ మస్తానరావు, చిలకలూరిపేట ఎంపీపీ దేవినేని శంకర రావు, యడ్లపాడు మండల కన్వీనర్ జాలాది శంకర్, మాజీ ఎంపీపీ మద్దూరి భాస్కర రెడ్డి,మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ దరియవాలి, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు కొప్పురావూరి పటేల్, సింగారెడ్డి కోటిరెడ్డి, మంగు ఏడుకొండలు మరియు పలువురు వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు .

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన: పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు.





చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మార్చి:10పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 106 ఫిర్యాదులు అందాయి. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదుల కు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి, నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని ఎస్పీ సూచించారు. బెల్లంకొండ మండలం గంగిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన ఆసుల జగన్ అను అతనికి 3 1/2 సంవత్సరాల క్రితం విజయవాడ నందు కడప జిల్లాకు చెందిన జబ్బిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అను అతను పరిచయమైనట్లు, జబ్బిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అను అతను సెక్రటేరియట్ నందు ఉద్యోగం చేస్తున్నట్లు చెప్పగా ఫిర్యాదు అయిన ఆసుల జగన్ తన అన్న కొడుకు అయిన ఆసుల నాగరాజు అను అతను చదువుకుని ఖాళీగా ఉన్నట్లు, ఏదైనా ఉద్యోగం ఇప్పించమని అడగగా ప్రభాకర్ రెడ్డి ఉద్యోగం ఇప్పించాలంటే ఐదు లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని చెప్పగా ఫిర్యాదు అయిన జగన్ 16.07.2021 వ తేదీన సత్తెనపల్లి యాక్సిస్ బ్యాంకు నుండి 2,50,000/-రూపాయలు ప్రభాకర్ రెడ్డి కి ట్రాన్స్ఫర్ చేసినట్లు,ఆ తరువాత ప్రభాకర్ రెడ్డి ని ఎన్నిసార్లు ఉద్యోగం గురించి అడగగా అదిగో ఇదిగో అని ఇప్పటివరకు ఉద్యోగం ఇప్పించకుండా డబ్బులు అడిగితే చంపుతానని బెదిరిస్తున్నందుకు గాను తగిన న్యాయం కొరకు ఈరోజు ఎస్పీని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. నరసరావుపేట ఎల్ టి నగర్ నందు నివాసం ఉంటున్న కాటుమాల సంగీతరావు అను అతను చిలకలూరిపేట రోడ్డు ఓవర్ బ్రిడ్జి పక్కన గల లూథరన్ హై స్కూల్ మెయిన్ గేటు పక్కన స్థలమును కొనుగోలు చేసినట్లు, ఆ సమయంలో విక్రయించిన లూథరన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ 14 మంది సంతకాలు చేసి పాస్టర్ గారు స్టాంపు వేసి సంతకం చేసి సదరు స్థలమును ఫిర్యాదుకు స్వాధీన పరిచినట్లు, అయితే నాకు విక్రయించిన స్థలమునందు కొండమూడి ప్రీతి కుమార్ మరియు రత్నకుమార్ అనువారు అక్రమంగా గోడలు కడుతుండగా ది.06.03.2025 వ తేదీ సాయంత్రం ఆరు గంటల సమయంలో ఈ స్థలం వద్దకు వెళ్లగా ఫిర్యాదుని పెట్టి కొట్టినట్లు మరియు ఒరిజినల్ డాక్యుమెంట్ వారికే అప్పగించమని బెదిరిస్తున్నందుకుగాను తమ న్యాయం కొరకు ఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. నరసరావుపేట పోస్టల్ కాలనీకి చెందిన తుమ్మా రామాంజనేయులు అనువారు తన చిన్ననాటి స్నేహితుడు అయిన తన్నీరు రవికుమార్ కు వ్యాపారం నిమిత్తం ఫిర్యాదు ద్వారా మిత్రుల వద్ద నుండి మొత్తంగా 1,25,00,000/- రూపాయలు తీసుకుని నాలుగు సంవత్సరాలుగా డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నట్లు డబ్బులు అడిగినప్పటి నుండి రవికుమార్ తన భార్య చేత కేసు పెట్టిస్తానని మరియు ఐపి దాఖలు చేస్తానని బెదిరిస్తున్నందుకు గాను తగు న్యాయం కొరకు ఎస్పీని కలిసి ఇవ్వడం జరిగింది. చిలకలూరిపేట గ్రామ నివాసి అయిన కీర్తి లక్ష్మణ కు చిలకలూరిపేట గడియార స్తంభం సెంటర్ నందు గల షాపును చుండూరు నరేంద్ర అను వ్యక్తికి నెలకు 19 వేల రూపాయల చొప్పున అద్దెకు ఇవ్వగా ది.07.07.2024 వ తేదీ నుండి అద్దె చెల్లించకుండా షాపు తెరవకుండా, కనబడకుండా వెళ్ళిపోయినట్లు అనేక సార్లు ఫోన్ చేసిననూ ఫోన్ లో ఫిర్యాదుని అసభ్యకరంగా బూతులు తిడుతూ షాపు ఖాళీ చేయను, నీకు దిక్కున చోట చెప్పుకో అని బెదిరిస్తున్నట్లు, తనకు తెలియకుండా షాపు తాళాలు తీస్తే షాపులోని సామాను పోయాయని ఫిర్యాదు మీద కేసు పెడతానని బెదిరిస్తున్నందుకు గాను ఈరోజు ఎస్పీని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది అచ్చంపేట గ్రామానికి చెందిన వలేరు హనుమా అను అతని వద్దనుండి విజయవాడకు చెందిన నాగరాజు మరియు అతని దగ్గర పని చేసే లతా అనువారు ఉద్యోగం ఇప్పిస్తామని మాయమాటలు చెప్పి ఫిర్యాదు వద్ద నుండి అక్షరాల రెండున్నర లక్షల రూపాయలు తీసుకొని మోసం చేసినటువంటి డబ్బులు అడుగుతుంటే ఎటువంటి రెస్పాన్స్ లేకుండా రెండు నెలలో ఇస్తామని మభ్యపెడుతున్నందుకు గాను ఎస్పి ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. గురజాల మండలం పల్లెగుంత గ్రామానికి చెందిన నార్ల ఆదిలక్ష్మి రెండవ కుమారుడు అయిన నార్ల లక్ష్మణరావు 10 లక్షల రూపాయలు పోటు రామ్మూర్తి వద్ద అప్పుగా తీసుకొని అప్పు చెల్లించినందుకుగాను ఫిర్యాదు ఇంటిని మరియు భూమిని ఆక్రమించుకున్నట్లు తన జీవిత ఆధారమైన భూమిని వారి వద్ద నుండి తిరిగి ఇప్పించవలసిందిగా ఎస్పీని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. సత్తెనపల్లి పట్టణం వెంగల్ రెడ్డి నగర్ కు చెందిన జడ సురేష్ అను అతను బజాజ్ ఫైనాన్స్ నందు పర్సనల్ లోను 90, 046/- రూపాయలు తీసుకున్నట్లు దానికిగాను వారికి 1,13,132/-రూపాయలు చెల్లించిన తర్వాత ఐదు లక్షల లోన్ ఇప్పించుట కొరకు 30 వేల రూపాయలు వెంకటేశ్వర్లు అదనంగా అడుగగా ఫిర్యాదు ఆ డబ్బులు ఇవ్వకపోవడంతో బాధలోనూ రద్దు చేయకుండా ఇంకా రెండు లక్షల రూపాయలు చెల్లించాలని బెదిరిస్తున్నందుకుగాను సదరు బజాజ్ ఫైనాన్స్ కంపెనీ వెంకటేశ్వర్లు మీద తగు చర్య తీసుకుని వలసిందిగా ఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహకారాలు అందించారు.

# గుడిలో హుండీ నగదు చోరీ



వలిగొండ మార్చి 10 (నిజం చెపుతాం) ఆదివారం అర్ధరాత్రి నగదు చోరి జరిగిన ఘటన మండల పరిధిలోని వెల్వర్తి గ్రామంలో దుర్గామాత గుడిలో దొంగలు హుండి పగలగొట్టి నగదు ఎత్తుకెళ్లారు. సోమవారం ఉదయం గుడి నిర్వాహకురాలు పిట్టల జయమ్మ వెళ్లి చూడగా తాళాలు పగలగొట్టి హుండికి రంధ్రం చేసి నగదును ఎత్తుకెళ్లిన విషయం గమనించింది. ఈ విషయాన్ని గ్రామ పెద్దలకు తెలియజేయగా వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి దొంగతనానికి పాల్పడ్డ దుండగుల ఆచూకీ తెలుసుకుంటామన్నారు. గుడి వద్ద, గ్రామంలో అక్కడక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే ఇలాంటి సంఘటనలు జరగవని ఆ దిశగా గ్రామ పెద్దలు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు అందించాలని ఎస్సై యుగంధర్ గౌడ్ సూచించారు.

# బాధిత కుటుంబాలకు బియ్యం అందజేసిన కేదారి గౌడ్



రాజపేట,మార్చి10(నిజంచెపుతాం) రాజపేట మండల కేంద్రనికి చెందిన షాపూరి యాదమ్మ,దాడి సాయిలు ఇటీవల మరణించినగా సోమవారం స్వాతీ చికెన్ సెంటర్ నెమిలె కేదారి గౌడ్ ఇరువురి కుటుంబాలకు ఒక్కొక్కరికి 50 కిలోల చొప్పున బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గోలకొండ భిక్షపతి, నెమిలె రమేష్, ప్రశా%శీ%త్, పిండికూర మహేశ్, రాజు, ప్రవీణ్, కరుణాకర్,రంగళ్ళ శ్రీనివాస్, కూతురు లింగం, ప్రశా%శీ%త్,కనకయ్య,లక్ష్మయ్య, కృష్ణ. ఎర్రగోకుల వినోద్,శ్రావణ్, సదానందం, గౌటే రాజు తదితరులు పాల్గొన్నారు

# బీటీ రోడ్డు నిర్మాణం పనులు వెంటనే చేపట్టాలి...



**- సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ.**

తుర్కపల్లి, మార్చ్ 10(నిజం చెపుతాం) :సిపిఎం పార్టీ పోరు బాట కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున తుర్కపల్లి మండలంలోని ములకలపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలని నిరసన కార్యక్రమం చేపట్టరు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ ములకలపల్లి గ్రామంలో గతంలో పోసిన ఎస్సీ కాలనీ కి పోయే సిసి రోడ్డు పగిలి గుంతల మయంగా మారిందని సిసి రోడ్డుకు ఇరువైపులా మట్టి లేక పెద్ద వాహనము వస్తే ద్విచక్ర వాహనము గుంతలో పడిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ములకలపల్లి మెయిన్ రోడ్డు నుండి ములకలపల్లి గ్రామం మీదుగా గొల్లగూడెం వరకు వేయాల్సిన బీటీ రోడ్డు టెండర్ అయి సంవత్సరం గడుస్తున్న ఇప్పటి వరకు కలవట్టులు మాత్రమే కట్టి మట్టి కుప్పలు పోసి వదిలేసారు.ములకలపల్లి మెయిన్ రోడ్డు నుండి గ్రామ కు వెళ్లే దారిలో బ్రిడ్జి నిర్మాణం రింగులు తోటి నిర్మించడం వల్ల బ్రిడ్జి చాలా లోతులో ఉండి ఇటువైపు రోడ్డు అటువైపు రోడ్డు చాలా హైట్ లో ఉండి భవిష్యత్తులో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఈ బీటి రోడ్డును అధికారులు ప్రభుత్వం కాంట్రాక్టర్లు వెంటనే స్పందించి రోడ్డు నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ మండల కమిటీ సభ్యులు తూటి వెంకటేశం ములకలపల్లి శాఖ కార్యదర్శి గుండెబోయిన వెంకటేశం నాయకులు సిల్వర్ పెంటయ్య యాకూబ్ భూక్య లక్ష్మి గుంటి లక్ష్మి, గుండెబోయిన మల్లమ్మ సత్తయ్య కొమురయ్య మల్లయ్య చింటూ తదితరులు పాల్గొన్నారు.

# హెూప్ హైలాండ్ లో ఎకో టూరిజంని అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రణాళికను సిద్ధం చేయాలని..







**- "జిల్లా కలెక్టర్ షణ్మోహన్"**

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) మార్చ్ 10:- సోమవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, జిల్లా అటవీ శాఖ అధికారి ఎ.రవీంద్రనాథ్ రెడ్డి, పోర్టు అధికారి కెప్టెన్ ధర్మశాస్త్ర, అటవీ, పర్యాటక, మత్స్య, మెరైన్ పోలీస్ శాఖల అధికారులతో కలిసి హెూప్ ఐలాండ్ లో పర్యటించారు. కాకినాడ సముద్ర తీరంలో ఉన్న రాష్ట్ర ప్రత్యేక రక్షణ దళం కార్యాలయం నుంచి హెూప్ ఐలాండ్ కు చేరుకుని అక్కడి ప్రదేశాలను పరిశీలించారు. ఎకో టూరిజంని అభివృద్ధికి అనువుగా ఉన్న పరిస్థితులు, హెూప్ హైలాండ్ పరిధి, మడ అడవులు, వన్యప్రాణుల సంరక్షణ, సందర్శకులకు బోటింగ్ సౌకర్యం ఇతర అంశాలను జిల్లా కలెక్టర్ షణ్మోహన్..ఆయా శాఖల అధికారులతో ఈ సందర్భంగా చర్చించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెూప్ ఐలాండ్ ప్రాంతాన్ని పర్యాటక రంగానికి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. ఇందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా మత్స్యశాఖ అధికారి కె. కరుణాకర్ బాబు, ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎస్ఎస్ఆర్.వరప్రసాద్, సెక్షన్ అధికారి ఎం. నాగార్జున, అసిస్టెంట్ టూరిజం అధికారి వి. త్రిమూర్తులు, వాటర్ ఫ్లీట్ అసిస్టెంట్ మేనేజర్ గంగా బాబు, పోర్ట్ సీఐ పీ.సునీల్ కుమార్, మెరైన్ ఎస్సై పీ.సురేష్ ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డిండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది, వసతులు లేక రోగులు తీవ్ర ఇబ్బంది...





డిండి(గుండ్లపల్లి) మార్చి 10 (నిజం చెపుతాం)డిండి మండల కేంద్రంలో ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సరైన వసతులు లేక సిబ్బంది సరిపోను లేక రోగులు మండల ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు. త్రాగునీరు వసతి లేదు, మిషన్ భగీరథ నీళ్లు వారానికి రెండుసార్లు రావడం రోగులకు తాగునీరు సరఫరా లేక రోగులు ఇబ్బందికి గురవుతున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బోర్ వేసి దాహార్తి తీర్చాలని రోగులు మండల కేంద్రము పరిధిలోని ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరుగుదొడ్లు లేకపోవడం గమనార్హం చుట్టూ చెత్త పిచ్చి చెట్లు ఆవరణలో నిండి ఉన్నాయి. వాటిని తొలగించే వారే లేరా? పరిసరాలు పరిశుభ్రంగా ఉండాల్సింది పోయి చిత్త కుప్పలతో నిండి ఉంది. సరైన సిబ్బంది లేక రోగులు ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్న పట్టించుకోని జిల్లా వైద్యాధికారులు. వీధి కుక్కలు స్వైరా విహారం చేస్తున్న పట్టించుకోవడం లేదు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన వారికి కుక్కలు కాటేస్తే దానికి బాధ్యత ఎవరు? వైద్యాధికారుల నిర్లక్ష్యమా? నల్గొండ జిల్లా కేంద్రానికి చిట్టచివరణ ఉన్నందున ప్రభుత్వంగానీ, జిల్లా వైద్యాధికారులు పట్టించుకోవడంలేదని పలువురు ప్రజలు వాపోతున్నారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మందుల ప్రిసిక్షన్ స్లీప్ లో కాకుండా చిన్న అట్టముక్కలపై రాసి ఇవ్వడం విడ్డూరం, ఈ ఆరోగ్య కేంద్రానికి మండలంలోని చుట్టుపక్కల ప్రజలు వస్తుంటారు. వారికి సరైన వసతులు లేక వైద్యాధికారి అందుబాటులో స్థానికంగా ఉండాలి కానీ వైద్యాధికారి హైదరాబాద్ నుండి దిండికి వారానికి రెండు రోజులు మాత్రమే రావడం వచ్చిన రోజైనా పూర్తిగా డ్యూటీ చేయకుండా ఉదయం 11 గంటలకు వచ్చి 12 గంటల తిరిగి ఇంటికి బయలుదేరడం గమనర్హం. వచ్చిన రోగులకు పట్టించుకునే వారు లేకపోవడం ఏదైనా అత్యవసర వైద్యం అందించాలంటే సిబ్బంది లేక అచ్చంపేట ఆస్పత్రికి లేదా కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిను తీసుకపోవడం తన ఆయుష్షు ఉంటే బతకడం లేదా కావడం జరుగుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికార స్పందించి ప్రజలకు రోగులకు వైద్యం చేయడానికి 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని పిండి మండల ప్రజలు కోరుతున్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమస్యలతో నుండి సమస్యలను పరిష్కరించే సౌకర్యాలు వసతులు కల్పించాలని కొన్ని మాసల నుండి ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖ అధికారులకు వేడుకుంటున్న ఫలితం మాత్రం శూన్యం. డిండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది కొరత వేధిస్తోంది. వైద్యాధికారుల పోస్టులు రెండు ఉన్న ప్రస్తుతం ఒక్కరే పని చేస్తుండడం ఆరు సమయానికి అందుబాటులో లేకపోవడం విడ్డూరం. నిత్యం ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు సంఖ్యకు అనువైన గదులు టాయిలెట్స్ లేవకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు కల్పించి అదే విధంగా కాళీగా ఉన్న పోస్టులలో సిబ్బందిని ఏర్పాటు చేయాలని దిండి మండల మరియు చుట్టుపక్కల గ్రామాలలోని ఆసుపత్రికి వచ్చే ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా చూడాలని శాఖా పరమైన అధికారులను కోరుతున్నారు. ఈరోజు ఆస్పత్రి ని పరిశీలన కోసం వెళ్లగా ఆయుష్ వైద్యురాలు వివరాల కోరగా సిబ్బంది కొరత ఉందని, వైద్యాధికారులు ఇద్దరికి పోస్టులు ఉన్న ఒక్కరే విధులు నిర్వహిస్తున్నారు. దీంతో రోగులకు సకాలంలో సరైన విద్యం అందడం లేదు మండలంలో 22 మంది ఏఎన్ఎం లకు గాను 11 మంది ఉన్నారు 11 మంది ఖాళీగా వున్నాయి.స్టాఫ్ నర్స్ లు ముగ్గురికి ఒక్కరే ఉన్నారు. సూపర్వై జర్ పోస్టులు రెండు ఖాళీగా ఉన్నాయి. ఇద్దరు ఫార్మసిస్టులకు ఒక్కరే ఉన్నారు. ఆశానోడల్ అధికారితో పాటు ఇద్దరు వాచ్మెన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. జిల్లా ఉన్నతాధికారులు వెంటనే ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తారని డిండి మండల, పరిసర గ్రామాల ప్రజలు వైద్యశాఖ ఉన్నతాధికారులను కోరుతున్నారు.

# "ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు సాధికారత సాధించాలి"

**- "మహిళ సాధికారత కోసం ఆక్షన్ ఎయిడ్ సేవలు అభినందనీయం"**
**-పరిషత్ సి.ఈ.ఓ ఎన్.శోభారాణి జిల్లా**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 10(నిజం చెపుతాం)ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు సాధికారత సాధించాలని యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ ముఖ్య కార్యా నిర్వాహణాధికారిని ఎన్. శోభారాణి అన్నారు.ఆక్షన్ ఎయిడ్ ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా కేంద్రంలోని పశు సంవర్ధక శాఖ సమావేశ హాల్ లో మహిళా దినోత్సవ వేడుక జరిగింది.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జడ్పి సీఈఓ శోభారాణి సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ...మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని ఇందుకు గాను ప్రభుత్వ పథకాలన్నింటిని సద్వినియెగం చేసుకోవాలని అన్నారు.అలాగే మహిళా అభివృద్ధి,సంక్షేమ పదకాలతో పాటుగా మహిళలు మరియు పిల్లల రక్షణ కోసం ఉన్న చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఇందుకు గ్రామాలలో అవగాహన కల్పిస్తున్న ఆక్షన్ ఎయిడ్ సంస్థ కృషి అభినందనీయమని అన్నారు.సీడీపీఓ శైలజ మాట్లాడుతూ...ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీర్మానం తో సభ్యదేశాల ఆమోదంతో మార్చి ఎనిమిదవ తేదీన ప్రపంచమంతా మహిళా దినోత్సవం జరుపుకుంటారని, అయితే మహిళలు విద్యా,ఉపాది,సామాజిక,ఆర్థిక రంగాలలో సమాన ఆకాకాశాలను అందిపుచ్చుకోవాలని అన్నారు.హింస లేని స్వేచ్ఛ సమానత్వం కోసం ప్రభుత్వాలతో పాటుగా సామాజిక సంస్థలు కృషి చేయాలని అన్నారు.మహిళలు పారిశ్రామిక రంగాలలో సైతం విజయం సాధిస్తున్నారని ఇంకా ఎక్కువ సంఖ్యలో ముందుకు రావాలని ఉపాది కల్పించే స్థాయికి రావాలని అన్నారు.ఆక్షన్ ఎయిడ్ ప్రోగ్రాం లీడ్ డాక్టర్ ఇర్ఫాన్ మాట్లాడుతూ...ఆక్షన్ ఎయిడ్ గత యాభై మూడు సంవత్సరాలుగా సామాజిక సేవ చేస్తున్నదని జిల్లాలో ఏడూ గ్రామాల్లో పిల్లలు, మహిళలు,వలస కార్మికులతో కలిసి పనిచేస్తున్నదని అన్నారు.ముఖ్యంగా మహిళ సాధికారత కోసం తమ సంస్థ కృషి చేస్తున్నదని అందులో భాగంగా నైపుణ్య శిక్షణలు ఇస్తున్నామని యువతులకు డ్రైవింగ్ లో శిక్షణ ఇచ్చి డ్రైవింగ్ లైసెన్స్ కూడా ఆక్షన్ ఎయిడ్ ఇప్పించేందుకు కృషి చేస్తున్నదని అన్నారు.ఈ కార్యక్రమానికి హ్యూమన్ రైట్స్ డిఫెండర్ సురుపంగ శివలింగం అధ్యక్షత వహించగా ఐసీడీస్ సూపర్వైజర్ పద్మ,ఎల్ ఆర్ పి కో ఆర్డినెటర్ కవిత వాలింటర్లుచంద్రకళ,మాధవి,వీలీడ్ కోఆర్డినేటర్ మల్లీశ్వరి,వివిధ గ్రామాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# భారత్ విభూషణ్ అవార్డు అందుకున్న గంగదారి సుధీర్




ఆలేరు మార్చి 10 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయిగూడెం గ్రామానికి చెందిన గంగదారి సుధీర్ కుమార్ కు అరుదైన గౌరవం లభించింది. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జిసిఎస్ వల్లూరి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో భారత్ విభూషణ్ అవార్డు - 2025 జాబితాలో తనకు స్థానం దక్కింది. మెరుగైన సమాజం కోసం ఆకలితో అలమటిస్తున్న వారికి అన్న ప్రసాదాలు,పండ్ల పంపిణీ మరియు నిత్యవసర సరుకులు,ఆపదలో ఉన్న నిరుపేదలకు తన వంతు సాయం చేస్తున్న సేవలను గుర్తించి. ఆదివారం నాడు హైదరాబాదులోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో జరిగిన జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ జాతీయస్థాయి అవార్డు ఫంక్షన్లో మహిళ కార్పొరేషన్ చైర్మన్ బంద్రు శోభారాణి గంగదారి సుధీర్ కుమార్ ను శాలువాతో ఘనంగా సత్కరించి,ప్రశంస పత్రంతో పాటు భారత్ విభూషణ్ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిసిఎస్ వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ బి.ఆర్ శ్రీనివాస రాజు, స్టేట్ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి,దైవజ్ఞా శర్మ,అనుపమ,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఖరారైన విజయ్ శాంతి నీ కలిసి శు భాకాంక్షలు తెలిపిన

**- కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు రహీమ్ షరీఫ్‌లి**

సంస్థాన్ నారాయణపురం,మార్చి10,(నిజం చెపుతాం):తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్యే కోటాలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా విజయ్ శాంతి నీ ఖరారు చేయడంతో వారు నామినేషన్ పత్రాలను సమర్పించడం కోసం శాసన సభలోకి రావడం సందర్భంగా వారిని మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు ఎండీ రహీం షరీఫ్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉ ద్యమరాలు అయినటువంటి విజయ్ శాంతి కి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ గా ఖరారు చేయడంతో ఒక మహిళను శాసన మండలి కి ఎన్నిక చేయడం ద్వారా మహిళల గౌరవం మరింత ఎక్కువగా ఉన్నత స్థానంలో నిలబెట్టినందుకు అధిష్టానానికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియచేశారు.



# కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్ కి వివాహ ఆహ్వాన పత్రిక అందజేత



సంస్థాన్ నారాయణపురం,మార్చ్10,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని జనగాం గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ యువనేత ఆమనగంటి తిరుమలేష్ వివాహ ఆహ్వాన పత్రికను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్ కి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు బంధుమిత్రులు,తదితరులు,పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గొర్రెల కాపరి మృతి



మునుగోడు మార్చు 10 (నిజం న్యూస్): మునుగోడు మండలం చొల్లెడుకు పోయే రహదారిలో మునుగోడు మండలంలోని కచలాపురం గ్రామానికి చెందిన చిరగోని బాలమ్మ, భర్త నర్సింహా, 58 సంవత్సరాలు, కులం : యాదవ్ మునుగోడు లోని చౌటుప్పల్ రోడ్డు లో గల రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ దగ్గరలో నివాసం ఉంటూ గొర్రెల కాపరిగా జీవనం సాగిస్తున్నది. ప్రతి రోజు ఉదయం గొర్రెలను మేపడానికి వెళ్లి తిరిగి సాయంత్రం ఇంటికి వస్తుంటది. అదే మాదిరిగా, ఈ సోమవారం రోజు సదరు చిరగోని బాలమ్మ మునుగోడు కు చెందిన నారగోని నర్సింహా తో కలిసి గొర్రెలను తోలుకొని వెళ్తుండగా, మార్గ మధ్యలో కమ్మగూడెం శివారులోని కర్నాటి ఈశ్వర్ చలక వద్దకు వెళ్లేసరికి మునుగోడు వైపు నుండి %ూ 05 జుఖీ% 0202 నెంబర్ గల ఇసుక ట్రాక్టర్ డ్రైవర్ దెందే మల్లేష్ అనే వ్యక్తి ట్రాక్టర్ ను అతి వేగంగా, అజాగ్రత్తగా నడిపి చిరగోని బాలమ్మ కు టక్కర్ ఇవ్వగా బాలమ్మ కు రక్త గాయాలు అయి అక్కడికక్కడే చనిపోయింది. ఇట్టి విషయములో మృతిరాలి కొడుకు చిరగోని లింగస్వామి పిర్యాదు ఇవ్వగా సదరు దెందే మల్లేష్ పై కేసు నమోదు చేసి ఎస్ ఐ ఇరుగు రవి విచారణ చేస్తున్నాము అన్నారు...

# బీజేపీ జిల్లా అధ్యక్షుడుకి ఘన స్వాగతం...

**- యాదగిరిగుట్ట నుండి భువనగిరికి భారీ బైక్ ర్యాలీ**

యాదగిరిగుట్ట,మార్చి10(నిజంచెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన ఊట్కూరి అశోక్ గౌడ్ సోమవారం పదవి బాధ్యతలు స్వీకరణ కార్యక్రమానికి, యాదగిరిగుట్ట పట్టణం మీదుగా భువనగిరికి వెళుతున్న సందర్భంగా గుట్టలో బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున బైకు ర్యాలీతో ఘన స్వాగతం పలికి,ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఉట్కూరు అశోక్ గౌడ్ మాట్లాడుతూ యాదాద్రి జిల్లాలోని ఒక మారుమూల ప్రాంతం నుండి ఒక బడుగు బలహీన వర్గానికి చెందినటువంటి తనకు అధ్యక్ష బాధితులు అప్పజెప్పడం పార్టీ గొప్పతనానికి నిదర్శనమని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలకడం పైన హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలోని ప్రతి ఒక్క ఇంటికి బీజేపీ జెండా పోయే విధంగా ప్రయత్నం చేస్తానని వచ్చే



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా ఏంటో చూపిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శీను, జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య,పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్, మండల అధ్యక్షురాలు గుంటుపల్లి మహేశ్వరి, ఆకుల



చంద్రమౌళి,భానుచందర్,బోడరాధ,నరేష్, బుచ్చిబాబు, రాజిరెడ్డి,బొడ్డు సుజాత, భువనగిరి శ్యాంసుందర్, బెల్డి అశోక్,బీరు మల్లయ్య, వీరేష్, రాజమణి, సురేష్,కర్రె శ్యామ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఆలోచన విధానలు నేటి యువతకు ఆదర్శం

**- ఎండి జహంగీర్ సిపిఎం జిల్లా కార్యదర్శి**

ఆలేరు మార్చి 10 (నిజం చెపుతాం)అమరుడు కామ్రేడ్ బోనగిరి గణేష్ సంతాప సభ సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ. ఇక్బాల్ అధ్యక్షతన పెద్దమ్మ వాడ లో వారి స్వగృహం నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ హాజరై మాట్లాడుతూ భోనగిరి గణేష్ మరణం ఈ ప్రాంత యువజన ఉద్యమాలకు ప్రజా పోరాటాలకు తీరని లోటని అన్నారు. బడుగు బలహీన వర్గాలను ఐక్యం చేసి బలమైన ప్రజా పోరాటాలు నిర్మించడమే భువనగిరి గణేష్ కు నిజమైన నివాళి అని సందర్భంగా అన్నారు. గణేష్ తను చదువుతున్న కాలం నుండే విద్యార్థి సంఘంలో చేరి విద్యార్థి సంఘం నాయకుడుగా విద్యార్థి సమస్యలపై పోరాటాలతో పాటుగా యువజన ఉద్యమంలో భాగస్వామ్యం అయి డివైఎఫ్ఐ జిల్లా స్థాయి వరకు ఎదిగాడని,నిరంతరం దోపిడీ పీడనలకు ఎదురొడ్డి నిలబడి గణేష్ ఆలోచన విధానం నేటి యువతకు ఆదర్శమని అన్నారు. యువత ప్రజా సమస్యల పరిష్కారం కోసం గణేష్ అడుగుజాడల్లో నడవాలని ఆయన అన్నారు. ఆలేరు ప్రాంతం కమ్యూనిస్టు పోరాటాలకు కమ్యూనిస్టుల త్యాగాలకు నిలవైన ప్రాంతమని ఇక్కడ అనేక పోరాటాలు అమరుల త్యాగాల స్ఫూర్తితో ప్రేరణ పొందిన గణేష్ లాంటి యువత నేడు ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు అర్థం చేసుకొని ప్రజా పోరాటాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం,సిపిఎం మండల కార్యదర్శి దుపటి



వెంకటేష్,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు,కృష్ణ,పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ మోరిగాడి చంద్రశేఖర్,సిపిఎం నాయకులు మోరిగాడి రమేష్,మాజీ సర్పంచ్ లు సూదగాని సత్య రాజయ్య,జూకంటి పౌలు,నల్లమాస తులసయ్య,డివైఎఫ్ఐ జిల్లా నాయకులు ఎండి. సలీం,ఎండి. సాజిద్,ఆలేరు పట్టణ నాయకులు తాళ్లపల్లి గణేష్,గనగాని మల్లేష్,వడ్దేమాన్ బాలరాజు,పిక్క గణేష్,బోప్పిడి యాదగిరి, చెన్న రాజేష్,కాసుల నరేష్,మాదాని నవీన్,వడ్దేమాన్ విప్లవ్, మోరిగాడి అశోక్,అంజయ్య,కటకం సుదర్శన్,కొరుటూరి ఉపేందర్,యసరవు ప్రసాద్,గొడుగు దాసు,గాడిపల్లి ప్రశాంత్,మంగళంపల్లి శివ,ప్రభాకర్,సాయిని,కళ్యాణ్,మద్దెల కుమార్,గణేష్ కుటుంబ సభ్యులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



# ముస్త్యాలపల్లి, మోటకొండూరు గ్రామ మధ్యన బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలి

**- గ్రామాలలో పేరుకుపోయిన మౌలిక సమస్యలను పరిష్కారం చేయాలి**

**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా డిమాండ్**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 10(నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ముస్త్యాలపల్లి,మోటకొండూరు గ్రామాల మధ్యన బీటీ రోడ్డు వెంటనే ఏర్పాటు చేయాలని,గ్రామాలలో పేరకపోయిన మౌలిక సమస్యలను పరిష్కారం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. సోమవారం భువనగిరి మండల పరిధిలోని ముస్త్యాలపల్లి గ్రామంలో సిపిఎం పోరుబాటలో భాగంగా గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ... పేదలు నివసిస్తున్న ఇండ్ల పై నుండి విద్యుత్ తీగలు వెళ్లడం వల్ల పలుమార్లు ప్రజలు ప్రమాదాల గురై ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా ఆ విద్యుత్తు తీగలను ఇండ్లపై నుండి తొలగించాలని కోరారు. ఏడు,ఎనిమిది గ్రామాలకు కీలకంగా ఉపయోగపడుతున్న మోటకొండూరు రోడ్డు కంకర వేసి 15 సంవత్సరాలు గడుస్తున్నా పట్టించుకునే నాధుడు లేక అనేక మంది ప్రయాణికులు ఆ బాట వెంబడి వెళుతుంటే ప్రమాదల గురవుతున్నారని అన్నారు. రోడ్డు మధ్యలో ఉన్న బ్రిడ్జి ధ్వంసం కావడం వల్ల అక్కడ అనేకమంది ఏర్పడ్డ గుంతలో పడి కాలు, చేతులు విరగొట్టుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణం స్పందించి బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలని, నూతన బ్రిడ్జిని నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా గ్రామంలో ఇండ్ల,ఇండ్లు స్థలాలు స్థలాలు లేనివారు ఉన్నారని వారందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మాణం చేసి ఇవ్వాలని సూచించారు. రేషన్ కార్డులు,పెన్షన్ల కోసం దరఖాస్తులు పెట్టుకుని ఎదురు చూస్తున్నారని రాత కలిగిన వారందరికీ వెంటనే పెన్షన్లు,రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఇంకా గ్రామంలో మంచినీళ్లు,మురికి కాలువలు,రోడ్లు ఆయా వార్డుల్లో పెండింగ్ లో ఉన్నాయని వాటి ఏర్పాటు కోసం ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్య పరిష్కారం కోసం ఈనెల 29న తహశీల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ



సభ్యులు దయ్యాల నర్సింహ,మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,శాఖ కార్యదర్శి కళ్లెం లక్ష్మీనరసయ్య,సిపిఎం నాయకులు గ్రామ వాసులు వడ్డే స్వామి,సురపంగా కుమార్,గంటపాక లక్ష్మయ్య,పసనాది నాగరాజు,శిల్పసునాది రామచంద్రం,సంగం వెంకటేష్,పల్లపు మల్లేష్, గంధమల్ల శ్రీను, పచ్చిమట్ల యాదగిరి, సంఘం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరి పాలన దినోత్సవ వేడుకలు...

**- స్వయంగా విద్యార్థులే ప్రభుత్వ ఉ ద్యోగులైన వేల,**

**- స్వపరి పాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు**

**- ప్రిన్సిపాల్ భారతి**

డిండి మార్చి 10(నిజం చెపుతాం)డిండి పట్టణ పరిధిలోని స్థానిక ఆల్ఫా ఆదర్శ ఉన్నత పాఠశాలలో స్వపరి పాలన దినోత్సవ వేడుకలను విద్యార్థిని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ స్వపరి పాలన దినోత్సవం సంధర్భంగా విద్యార్థులు కలెక్టర్ గా వంశీ, డిప్యూటి కలెక్టర్ గా ఇఫ్ర జబీన్, ప్రధానోపాధ్యాయులు గా తారుని ,డిఈఓగా ఆధ్య, ఎం.ఈ.ఓగా అక్షర, ,ప్రభుత్వా అధికారులుగా పాత్రలు పోషించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ భారతి మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి స్వయం ప్రభుత్వం అనేది విద్యార్థులకు వారి పాఠశాల కళాశాల జీవితంలో క్రియా శీలకంగా పాల్గొనడానికి మరియు తమ నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి గొప్ప అవకాశం లాంటిదని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు



అధికారుల లక్షణాలను అలవర్చటమే కాకుండా, సమాజ సేవలో వారి బాధ్యతను అర్థం చేసుకునేలా చేస్తాయి. మరియు విద్యార్థులు భవిష్యత్తులో సమాజాన్ని నడిపించే నాయకులుగా ఎదగాలంటే,చిన్న వయస్సులోనే వారి సామర్థ్యాలను మెరుగుపర్చుకోవాల్సిన అవసరం ఉంది. ఈ స్వపరిపాలన దినోత్సవము ద్వారా విద్యార్థులు నిబద్ధత, క్రమ శిక్షణ,సమర్థత వంటి విలువలను అభ్యసిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవం చెయ్యడము జరిగినది, పాఠశాల ఉపాధ్యాయులు, సినీ, ప్రకాష్, కీర్తి, బాగ్య లక్ష్మి, బార్గవతి, పూజ, లింగమయ్య, విద్యార్థిని విద్యార్థులు అందరి భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం విజయవంతం చేశారు.

# చదరంగంలో రాణిస్తున్న తెలంగాణ మైనారిటీ రెసిడెన్సియల్ గురుకుల పాఠశాల విద్యార్థిని

**- సముద్రాల సాయి ప్రియ**




నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మార్చి 10(నిజం న్యూస్ చదువే కాదు ఆటల్లోనూ సత్తా చాటుతున్నారు తెలంగాణ మైనారిటీ రెసిడెన్సియల్ గురుకుల పాఠశాల విద్యార్థిని సముద్రాల సాయి ప్రియ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా మైనారిటీ గురుకులాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభా పాటవాలు ప్రదర్శిస్తున్నారు. ఇటీవల సి ఎం కప్ ఛాంపియన్ షిప్‌లో స్టేట్ లెవల్ కు సెలెక్ట్ కాగా వరంగల్ జిల్లాలో చెస్ అసోసియేషన్ వారు నిర్వహించిన యునైటెడ్ వరంగల్ డిస్ట్రిక్ట్ ఓపెన్ టూ ఆల్ చెస్ ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ ఆధ్వర్యంలో కండక్ట్ చేసిన పోటీలో అండర్ 15 ఇయర్స్ ఫిమేల్ విభాగం లో 8 వ తరగతి చదువుతున్న సముద్రాల సాయి ప్రియ ఉత్తమ ప్రతిభ కనబరిచి ఛాంపియన్ షిప్ మొదటి స్థానం లో నిలిచారు. భవిష్యత్తులో గ్రాండ్ మాస్టర్ కావడమే లక్ష్యమని సాయి ప్రియ తెలిపారు. చదరంగం ఆడాలంటే మేథస్సు, ఓపిక ఎంతో అవసరం. అలాంటి ఆటలో నర్సంపేట మైనారిటీ గురుకుల పాఠశాలలో ఎనిమిదోవ తరగతి చదువుతున్న విద్యార్థిని సాయి ప్రియా ఉత్తమ ప్రతిభ కనభరచినందుకు తల్లి దండ్రులు, మైనారిటీ పాఠశాల ప్రిన్సిపల్ తో పాటు ఉపాధ్యాయుని బృందం అభినందించారు.

# స్థానిక ఎమ్మెల్యే చే నూతన వివాహ దంపతులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం



గార్ల, మార్చి 10, నిజం న్యూస్:- ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కోరం కనకయ్య గార్ల మండలంలోని 26 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్కులను పంపిణీ కార్యక్రమం ,మార్చి 10 సోమవారం నాడు మండలంలోని రైతు వేదిక హాలు నందు జరిగింది. రాష్ట్రం అనేక అప్పుల కుంపట్లో ఉన్నను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొక్కవోని దీక్షతో, నూతన వధూవరులకు వివాహ సందర్భంగా మొక్కవోని దీక్షతో ఈ కార్యక్రమాన్ని, పెండింగ్ లేకుండా పంపిణీ చేయుచున్నారని కనకయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ గారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు, గార్ల మండల తాహసిల్దార్, గార్ల ఎంపీడీవో తదితర ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బాణోత్ హతిరాం నాయక్, కోల కుమార్ గౌడ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి బీజేపీలోకి భారీ గ చేరికలు...



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మార్చి 10(నిజం న్యూస్ )కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు మరియు నర్సంపేట నియోజకవర్గంలో డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి నాయకత్వానికి ఆకర్షితులై యువకులు మరియు పెద్దలు కాంగ్రెస్ పార్టీ నుండి బీజేపీలో కి భారీగా చేరికలు జరుగుతున్నవి. హర్యనాయక్ తండ, అక్కల్ చెడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువనాయకులు లావుడ్య రాజు,లవుడియా శివ, బాదవత్ సంతోష్,భూక్యా నవీన్, మూడు వెంకన్న,బాధవత్ గణేష్,బాధవాత్ వెంకన్న,సంకెళ్ళ ఉప్పాలయ్య,కోరే మల్లయ్య,సంతోష్, గార్లు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటానని..మరియు రాబోయే స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ధామేరుప్పుల శేఖర్ జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్, బి జే వై ఎం జిల్ల కార్యదర్శి ఎర్ర రాజు, మురహరీ విజయ్,కాటి హరీష్, కీసరీ సాంబరాజు, పడిదమ్ హరికృష్ణ,కరేడ్ల గణేష్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యా దిక్సూచి కెరీర్ బుక్లెట్స్ పంపిణీ..

**- ఆర్.ఎస్.కె ఫౌండేషన్ అధినేత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 10(నిజం చెపుతాం)భువనగిరి మండల పరిధిలోని అనాజీ పురం గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆర్.ఎస్.కె ఫౌండేషన్ అధినేత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు స్టూడెంట్ మిత్ర సంస్థ వారి విద్యా దిక్సూచి కెరీర్ బుక్లెట్ ని పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ... విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్యం దిశగా మంచి చదువులు చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదిగి తల్లిదండ్రులకి గ్రామానికి చదివిన పాఠశాలకి గురువులకి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థిని





విద్యార్థులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ మిత్ర సంస్థ ప్రతినిధి చుక్కల రాము,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని విద్యార్థులు, ఆర్.ఎస్.కె టీం,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 10,( నిజం న్యూస్)ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు,సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ, లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీరబ్రహ్మచారి, లతొ కలసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబంధిత విభాగాల వారితో సమన్వయ పరుస్తూ దరఖాస్తుదారులకు దిశా, నిర్దేశము చేసి పరిష్కరించాలని అధికారులకు సూచించారు,ఈ సోమవారం డోర్నకల్ మండలం, బూర్గపహాడ్ గ్రామానికి చెందిన అప్పారావు గ్రామంలో ఉన్న రావి చెట్టు వ్రేళ్ళ వలన తమ ఇల్లు పగుళ్లు వస్తున్నాయని వెంటనే పరిష్కరించాలని దరఖాస్తు చేశారు,మహబూబాబాద్ మండలం బేతోలు కూ చెందిన భూక్యా బుజ్జి, భూమి సమస్యను పరిష్కరించాలని దరఖాస్తు చేశారు,కురవి మండలం కందికొండ గ్రామానికీ చెందిన చిలుకపెల్లి ముత్తిలింగం, స్వాతంత్ర సమరయోధులకు ఇళ్ల స్థలాలు వ్యవసాయ భూమి ఇవ్వాలని దరఖాస్తు చేశారు,వ్యవసాయ శాఖ 3, డిపిఓ 3, డి ఆర్ డి ఓ 4, ఎస్టీ వెల్ఫేర్ 3, ఎంపీడీవో బయ్యారం 5, డోర్నకల్ 3, మహబూబాబాద్ 3, తహసిల్దార్ కేసముద్రం 4, మహబూబాబాద్ 3, తదితర విభాగాలకు చెందిన (84) మొత్తం దరఖాస్తులు వచ్చాయని తెలిపారు,ఈ ప్రజావాణి కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహ స్వామి, డిసిఓ వెంకటేశ్వర్లు, సిపిఓ సుబ్బారావు, డిఈఓ ఏ. రవిందర్ రెడ్డి, ఎడి సర్వే ల్యాండ్ నరసింహమూర్తి, డిడి సురేష్ గ్రౌండ్ వాటర్,



డి పి ఓ హరి ప్రసాద్, డి ఎం కృష్ణవేణి, వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, డిడి ట్రైబల్ వెల్ఫేర్ దేశి రామ్ నాయక్, జిఎం ఇండస్ట్రీస్ సత్యనారాయణ, మైనార్టీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం సావిత్రిబాయి పూలే

**- డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి.**

**- డి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు కెలొత్ సాయి కుమార్ - గుగులోతు సూర్య ప్రకాష్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి10,( నిజం న్యూస్)మనదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు మహిళలకు మొదటిపాఠశాల స్థాపించిన, సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలే అని, సమాజంలో మహిళా విద్య పట్ల వ్యతిరేకత ఉన్న కాలంలో తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలిగా ఎదిగిన గొప్ప మహిళ సావిత్రిబాయి పూలే అని కొనియాడుతూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో డి ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు సాయి కుమార్ ,సూర్య ప్రకాష్ లు మాట్లాడుతూ. అట్టడుగు వర్గాలు, మహిళలకు చదువు, సంపద వంటి సమస్త హక్కులు నిరాకరింపబడిన దేశంలో ఆనాటి సమాజపు కట్టుబాట్లను, మనువాద సంప్రదాయాలను, ఆధిపత్యవర్గాలను ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా పాఠశాలలు ప్రారంభించి సమాజంలో ఎన్ని అవమానాలు ఎదురైనా మడమ తిప్పని ధీశాలి ఆమెను ఆదర్శంగా తీసుకోవాలి అని తెలిపారు. భారతదేశ చరిత్రలోనే సామాజిక విప్లవకారుడిగా ఘనతకెక్కిన జ్యోతిబా పూలే



సతీమణే "సావిత్రిబాయి పూలే"., కులమతాల పేరుతో తరతరాలుగా అణచివేతకు గురైన నిమ్నజాతి ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మ జ్యోతిభాపూలే అర్ధాంగి ఆమె. భర్తకు తగ్గ భార్యగా సావిత్రి కూడా ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నారు. భారతదేశంలో మహిళా విద్యకు పెద్దపీట వేస్తూ, ముఖ్యంగా అట్టడుగు వర్గాలకు చెందిన స్త్రీలు చదువు కొనేందుకు ఆమె పాఠశాలలు సైతం ప్రారంభించారు. విద్యార్థినిలు కూడా సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులు చదివి అన్ని రంగాల్లో రాణించాలని కోరుతున్నాను. సమాజంలో తల్లిదండ్రులుబాల్యవివాహాలను జరిపించ కుండా తమ పిల్లలను మంచి చదువులు చదివేలా ప్రోత్సహించాలి. దేశంలో ఆడపిల్లలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టేలా ప్రభుత్వాలు కూడా కఠినమైన చట్టాలు తీసుకురావాలి, అమలు చేయాలి. సావిత్రి బాయి పూలే ఆశయాలను కొనసాగిద్దాం. క్రాంతి బాయిగా ప్రజలందరూ పిలుచుకునే శ్రీమతి కీ.శే. సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా నేడు వర్ధంతి సందర్భంగా ఆమెకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ఐ నాయకులుఅజ్మీరావీరన్న,తరుణ్,అరుణ,లావణ్య,వెన్నెల,గాయత్రివిద్యార్థినులుపాల్గొన్నారు.

# మాత సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి...

**- ముఖ్యఅతిథిగా, పార్నంది రామయ్య సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 10, ( నిజం న్యూస్)గూడూరు మండల కేంద్రంలో మాతా సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతిని సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు పార్నంది రామయ్య హాజరై పూలమాల అలంకరించిన అనంతరం మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే భారతీయ సంఘసంస్కర్త ,ఉపాధ్యాయినిరచయిత్రి, ఆమె నిమ్మజాతి వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన గొప్ప వీరవనిత,



భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించిన ధీరశాలి సావిత్రిబాయి పూలే అన్నారు. మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తన సామాజిక బాధ్యతగా సావిత్రిబాయి పూలే జ్యోతిబాపూలే దంపతులు పోరాటం చేశారన్నారు. కత్తి స్వామి మాట్లాడుతూ. నేటి యువత సావిత్రిబాయి పూలే మార్గంలో పయనించి ఉన్నత విద్యను అభ్యసించాలని ప్రజాసేవ ,సామాజిక కార్యక్రమాలలో బాధ్యతగా భావించి ప్రజాభివృద్ధికి దోహదపడాలన్నారు .సమాజంలో జరుగుతున్న చెడు మార్గం నుండి మంచి మార్గానికి బాటలు వేయడానికి నేటితరం యువత ముందుండాలని కోరారు .ఈ కార్యక్రమంలో సామాజిక అధ్యయన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు మోకాల వెంకన్న, మండల అధ్యక్షులు చుంచ బాలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనారిటీ సెల్ రాష్ట్ర నాయకులు యాకూబ్ పాషా,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పలువురి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన సద్దాంహుస్సేన్

వేలేరు మార్చి 10(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండల కేంద్రానికి చెందిన, జినుకల పెద్ద రాజయ్య-రాజమ్మ మరియు గుండు వనమాల-శ్రీనివాస్ గార్ల ఆహ్వానం మేరకు వారి కుమారులు అనిల్-సాధన మరియు గుండు సాగర్-సాత్విక వివాహానికి వేలేరు మండల మాజీ ఉప



సర్పంచ్ సద్దాం హుస్సేన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో వారితో పాటు వేలేరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగుల రణధీర్ రెడ్డి, రాంచరణ్ అఖిల్ రాకేష్, మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు ఇంగ్లీష్ పట్ల అవగాహన కల్పిస్తున్న డాక్టర్ శరత్ బాబు



వరంగల్ ప్రతినిధి మార్చి 10 నిజం చెప్తాతా%శీ% వరంగల్ పర్వతగిరి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల అండ్ కళాశాల నందు ఆంగ్ల అధ్యాపకులుగా పనిచేస్తున్న డాక్టర్ శరత్ బాబు పర్వతగిరి ఎస్సీ హాస్టల్ మరియు బిసి హాస్టల్లో సందర్శించి హాస్టల్లో ఉండే విద్యార్థులకు విద్య యొక్క ప్రాముఖ్యత తల్లిదండ్రులు హాస్టళ్లకు పంపించిన తర్వాత విద్యార్థులు సమయాన్ని వృధా చేస్తే భవిష్యత్తు ఎంత అంధకారం గా ఉంటుందో ఈ సమయంలో సమయాన్ని వృధా చేయకుండా ఎవరైతే బాగా చదువుకుంటారో జీవితంలో అత్యంత గౌరవంగా మర్యాదలతో జీవించే ఆస్కారం ఉంటుందని విద్యార్థులకు సూచించిన మన డాక్టర్ శరత్ బాబు పది తొమ్మిది ఎనిమిది తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇంగ్లీషులోని సులభంగా నేర్చుకొని మాట్లాడేలా కొన్ని టిప్స్ ను నిర్వహించిన డాక్టర్ శరత్ బాబు విద్యార్థులు ఎవరు సమయాన్ని వృధా చేయవద్దని సమయం చాలా విలువైన ఈ సమయంలో మీరు ఎంత మంచిగా ఆలోచించినా చేస్తే ఈ రోజు ఎంత బాగుంటుందని విద్యార్థులకు తెలియజేసిన పర్వతగిరి గురుకుల సాంఘిక సాంక్షేమ పాఠశాల అండ్ కళాశాల ఆంగ్ల అధ్యయప్పకులు డాక్టర్ శరత్ బాబు విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది

# ఎంపీపీస్ సీతానగరం పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు



**- విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ.**
**- పిల్లల్లో చిన్ననాటి నుండే బయాన్ని పోగొట్టాలి.**
**- ప్రధానోపాధ్యాయులు పులి దేవేందర్ ముదిరాజ్**

గూడూరు ప్రతినిధి మార్చి 10 నిజం చెబుతాం గూడూరు మండలం, సీతానగరం పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాలప్రధానోపాధ్యాయులు పులి దేవేందర్ ముదిరాజ్మాట్లాడుతూగాఅక్షయ,పాధ్యాయులుగా. నీహారిక,తన్సిక,వ్యాయామ ఉపాధ్యాయులుగా .బాల కృష్ణ చక్కగా విధులు నిర్వహించారని అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ పిల్లలు స్వయంగా పాఠాలు బోధించడం వలన వారిలో భయం తొలిగి స్వచ్ఛ పూరితంగా ఉంటారని భవిష్యత్ లో వాటికి ఒక మధురానుభూతి గా మిగులుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి మేడం శ్రీలత, తల్లిదండ్రులు పిల్లలు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి




వరంగల్ ప్రతినిధి మార్చి 10 నిజం చెప్తాతా%శీ% వరంగల్ శంభునిపేట అండ్ రంగ సాయి పేట జంక్షన్ లో ఆర్ట్ ఆర్ట్ కలర్ గ్యాలరీలో భారత దేశ సంఘసంస్కర్త మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి కాకతీయ యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ అండ్ బీసీ రాష్ట్ర నాయకులు కత్తెరపల్లి దామోదర్ విచ్చేసి సావిత్రిబాయి పూల చిత్రపటానికి పుష్పలంకరణ చేసి అనంతరం మాట్లాడుతూ సాధించిన భాయి పూలే గొప్ప ఆదర్శ ప్రియురాలని ఆమె ఆశయ సాధనలో మనమందరం ముందుండాలని ఆమె భారతీయ సామాజానికి చేసిన సేవలను కొనియాడా%శీ% జరిగింది. ఈ కార్యక్రమంలో పూలే సామాజిక న్యాయవేదిక అధ్యక్షులు గెడల ప్రసాద్ కలకోట్ల కుమారస్వామి లిటిల్ లారెన్స్ స్కూల్ ప్రిన్సిపాల్ సింగారపు రాజకుమార్ సామాజికవేత్త మంద స్వామి బీసీ నాయకులు ఇనబోతుల లక్ష్మీనారాయణ వేల్పుగొండ రాజేష్ హరి తదితరులు పాల్గొన్నారు

# నేర రహిత సమాజ నిర్మాణంలో సీసీ కెమెరాల పాత్ర కీలకం






**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 10 (నిజం చెపుతాం)శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో గ్రామాలలో పోలీసు, ప్రజల భాగస్వామ్యంతో సిసి కెమెరాల ఏర్పాటు.సిసి కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట.మండలంలోని అన్ని గ్రామాలలో సిసి కెమెరాల ఏర్పాటుకు కృషి.శ్రీరంగాపూర్ నేరాలను నియంత్రించడంతో పాటు నేరస్థులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలకంగా నిలుస్తాయని వనపర్తి ఎస్పీ శ్రీ లిరావుల గిరిధర్ ఐపిఎస్ అన్నారు.సోమవారం రోజు వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో మరియు గ్రామాలలో దాతలు, ప్రజల భాగస్వామ్యంతో పోలీసుశాఖ ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు, కంట్రోల్ పాయింట్లను శ్రీరంగాపూర్ పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిజన ఐపిఎస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతికతతో సిసి కెమెరాలు అందుబాటులోకి వస్తున్నాయని, వీటిని ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయడం ద్వారా నేర రహిత సమాజాన్ని నిర్మించడంలో సిసి కెమెరాలు కీలకంగా మారుతున్నాయని చెప్పారు. అనేక కేసులును ఛేదించడంలో, దొంగతనాలు జరిగినప్పుడు సిసి కెమెరాల ద్వారా నిందితులను గుర్తించినట్లు ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని అప్పుడే గ్రామీణ ప్రాంతాలలో నేరాలను నియంత్రించడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రశాంత వాతావరణం కల్పించేలా చేయడంలో సిసి కెమెరాలు ఉపయోగపడతాయని ఆయన చెప్పారు. అంతే కాకుండా రోడ్డు ప్రమాదాలు జరిగే సందర్భంలో చాలా కేసులలో గుద్ది పారిపోయే వాహనాలను గుర్తించే అవకాశం సైతం సిసి కెమెరాలతో కలుగుతుందన్నారు.శ్రీరంగాపూర్ మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు పోలీసుశాఖ తీసుకుంటున్న చర్యలను సహకరిస్తూ ప్రతి గ్రామంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసేలా చూడాలని ఆయన కోరారు.శ్రీరంగాపూర్ ఎస్సై. రామకృష్ణ.చొరవ, ప్రత్యేక కృషితో పాటు గ్రామస్తులకు సిసి కెమెరాల ఏర్పాటు పట్ల.అవగాహన కల్పించి చైతన్యం చేయడం ద్వారా ప్రజలు ముందుకు రావడం అభినందనీయమని ఎస్పీ చెప్పారు.అనంతరం సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించి ఆర్థిక సహాయం చేసిన దాతలను జిల్లా ఎస్పీ శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కొత్తకోట సిఐ,రాంబాబు, శ్రీరంగాపూర్ ఎస్సై రామకృష్ణ, స్నేహ ఫౌండేషన్, రామేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, సింగల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు, రైస్ మిల్ ఓనర్స్ వెంకటేశ్వర్ రెడ్డి భాను ప్రకాష్ రెడ్డి ప్రభాకర్ నారాయణ వివిధ పార్టీల నాయకులు శ్రీహరి రాజు, మహిరుద్దీన్, మాజీ ఎంపీటీసీ ఎల్లస్వామి, రామేశ్వర్ రెడ్డి, రాముడు, గంగాధర్, రాధాకృష్ణ, గ్రామ ప్రజలు, యువత పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# వడదెబ్బ తగలకుండా ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

**- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 10 (నిజం చెపుతాం)సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో డీఎంహెచ్ఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎన్పిసిసీహెచ్ – హీట్ వేవ్ టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఉదయం, సాయంత్రం వేళల్లో పనులు చేసుకోవాలని, అత్యవసర పనులు ఉంటే మాత్రమే మధ్యాహ్నం బయటకు వెళ్లాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు ఎండల తీవ్రతపై అప్రమత్తమై తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బయటకు వెళ్ళినప్పుడు తాగునీరు వెంట తీసుకెళ్లాలని, వీలైనప్పుడల్లా తగినంత నీరు తాగాలని సూచించారు. అదేవిధంగా, అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ఆరు బయట పనిచేసే కార్మికులు ఎండల నుంచి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండ వేళల్లో బయటికి వెళ్లే సమయంలో కాటన్ దుస్తులు ధరించి, గొడుగు గాని టోపి గానీ పెట్టుకొని వెళ్లాలని సూచించారు.ఎండ దెబ్బ తగిలిన లక్షణాలు కనిపిస్తే వెంటనే చల్లని ప్రదేశానికి వెళ్లి ద్రవపదార్థాలు తాగి వైద్య సహాయం పొందాలని విజ్ఞప్తి చేశారు. చిన్నపిల్లలు, శిశువులు, గర్భిణీ స్త్రీలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని చెప్పారు.ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా రూపొందించిన "వడదెబ్బ నుండి రక్షించుకుందాం " అనే గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, వివిధ జిల్లా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# వరకట్నం, బాల్యవివాహాలు లేని సమాజాన్ని నిర్మించడమే లక్ష్యం





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 10 (నిజం చెపుతాం)సోమవారం జిల్లా కలెక్టరేట్ లోనికి సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వనపర్తి జిల్లాలోని మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో స్త్రీ పురుషులు ఇద్దరు సమానమేనని, లింగ సమానత్వం ప్రతి ఒక్కరి ఇంటి నుంచే ప్రారంభం కావాలని విజ్ఞప్తి చేశారు. వరకట్నం, బాల్యవివాహాలు లేని సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.గర్భిణీలకు లింగ నిర్ధారణ పరీక్షలు చేయించడం నేరమని, అటువంటి చర్యలకు సపోర్ట్ చేసేవారు కూడా నేరం చేసినట్లేనని అన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు.ప్రస్తుతం ప్రభుత్వాలు మహిళల కోసం ఎన్నో పథకాలు అందుబాటులోకి తెస్తున్నాయని వాటిని మహిళలు అందిపుచ్చుకొని ముందుకు రాణించాలని చెప్పారు. మహిళా శక్తి ద్వారా మన రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను మహిళలకు చేరువ చేసిందని, వాటి ద్వారా మహిళలు సమాజంలో ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. బాలికల కోసం సుకన్య సమృద్ధి యోజన అనే ఒక గొప్ప పథకం అందుబాటులో ఉందని దాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.మహిళలు తమ ఆర్థిక లావాదేవీలపై తాము నియంత్రణ కలిగి ఉన్నప్పుడే ముందుకు రాణించగలరని చెప్పారు. మహిళలు ఆర్థికంగా బలంగా ఉంటే వారిని ఎవరు ఏమీ చేయలేరని చెప్పారు.అదేవిధంగా మహిళలు తమ ఆరోగ్యంపై స్వయంగా జాగ్రత్తలు వహించాలని కలెక్టర్ సూచించారు. జాగ్రత్తలు వహించడం ద్వారా రొమ్ము క్యాన్సర్ అనే మహమ్మారిని దరిచేరనీయకుండా చేయవచ్చని చెప్పారు.ప్రస్తుతం జిల్లాలో ఎంతో మంది బాలికలు, మహిళలు చదువు, క్రీడలు, వైద్యం సహా అనేక రంగాల్లో రాణిస్తున్నారని అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజంలో మహిళలని గౌరవించడం ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వం మహిళల్ని కోటీశ్వరుని చేసేందుకు ఎన్నో కార్యక్రమాల్ని అందుబాటులోకి తెచ్చిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య మాట్లాడుతూ గతంతో పోలిస్తే మహిళలు ఇప్పుడు అన్ని రంగాల్లో చాలా మెరుగ్గా రాణిస్తున్నారని చెప్పారు. మన దేశానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి సహా ఎంతో మంది మహిళలు వివిధ రంగాల్లో రాణిస్తున్నారని వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు అభివృద్ధి సాధించాలని చెప్పారు. అదేవిధంగా పిల్లలపై తల్లిదండ్రులు దృష్టి సారించి, వారు తప్పుడు మార్గంలోకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు.డీఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజం అభివృద్ధి చెందాలంటే మహిళల పాత్ర ఎంతో కీలకమని, అబ్బాయిలతో సమానంగా వారికి కూడా సమానమైన విద్యా అవకాశాలు కల్పించి ప్రోత్సహించాలన్నారు. మహిళల కోసం రాజ్యాంగంలో ఎన్నో చట్టాలు ఉన్నాయని వాటి పట్ల అవగాహన కలిగి ఉండాలని చెప్పారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లాలో వివిధ రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని మోమెంటును అందజేశారు.జిల్లాలోని మహిళల అనేక కార్యక్రమాలు చేపడుతున్న జిల్లా కలెక్టర్కు జిల్లా సంక్షేమ శాఖ తరఫున మొమెంటును అందజేశారు.అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సిగ్నేచర్ క్యాంపెయిన్ పై జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. అదేవిధంగా, గర్భిణీల లింగ నిర్ధారణ పరీక్షలకుకు వ్యతిరేకంగా ఆర్డీఎస్ ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, ఆర్డీఎస్ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్, వివిధ శాఖలకు చెందిన మహిళ అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి ఇంటిగ్రేటెడ్ కు నిధులు మంజూరు

**- మండ్ల దేవన్న నాయుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 10 (నిజం చెపుతాం)రాష్ట్రంలో 55 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు 11వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయడంపై వనపర్తి కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు దేశ చరిత్రలోనే తొలిసారిగా పాఠశాల విద్యకు భారీ నిధులు కేటాయింపు పేద బడుగు బలహీన వర్గాల మధ్య తరగతి పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడానికి ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు కావడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని మండ్ల దేవన్న నాయుడు పేర్కొన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకటేసారి 55 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణానికి నిధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసినందుకుగాను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి,ఎంపీ మల్లురవి లకు దేవన్న నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# నాగర్ కర్నూల్ బీసీ కాలనీలో సమస్యలు





నాగర్ కర్నూల్ రిపోర్టర్ 10 ( నిజం చెపుతాం )కాలనీలో సీసీ రోడ్లు వేయాలి కాలనీకి కరెంట్ సౌకర్యం కల్పించాలిప్రతి ఇంటికి ఇంటి నంబర్ ఇవ్వాలిమిషన్ భగీరథ నీటి సౌకర్యం కల్పించాలిఅండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేయాలికాలనీకి అడ్డుగా ఉన్న గోడను తొలగించాలిపై సమస్యలు పరిష్కరించాలని బీసీ కాలనీ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే దీక్షలకు బిఎస్పీ జిల్లా ఇంచార్జ్ పృథ్వీరాజ్, అసెంబ్లీ అధ్యక్షులు కళ్యాణ్, తిమ్మాజీపేట్ మండల అధ్యక్షులు రాజు సంఘీభావం ప్రకటించారు. బీసీ కాలనీ సమస్యలు పరిష్కారం అయ్యే వరకూ బిఎస్పీ పార్టీ పూర్తి మద్దత్తు ఉంటుందని తెలిపారు. ఇ కార్యక్రమంలో బిఎస్పీ అసెంబ్లీ నాయకులు శ్రీ హర్ష ముదిరాజ్, శ్రీకాంత్, ఏడుకొండలు, అంజీ తదితరులు పాల్గొన్నారు.

# మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 1417 రోజులుగా పేదలకు అన్నదానం

### - ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్



వేములవాడ,మార్చి 10(నిజం చెపుతాం)ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1417 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున లక్ష్మీగణపతి, రాజన్న, భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని.నేటి అన్న దాతలుగా మనుమని పుట్టినరోజు సందర్భంగా పాత విజయ శ్రీనివాస్ దంపతులు, సోమవారం రోజున అన్నార్తులకు అన్నదానం చేయాలన్న సంకల్పంతో జగిత్యాల వాస్తవ్యులు నల్ల వసంత సతీష్ దంపతులు శాశ్వతఅన్నదాతలుగాలి జువ్వాడి స్నేహలత వెంకటేశ్వర రావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాల చందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని పేదలకు అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించాలను కునే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించా లని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, పాత సంతోష్, చల్లా సత్తయ్య, సగ్గు రాహు నాగుల చంద్రశేఖర్, భస్మాంగి బస్వరాజు, రంగారావు పాల్గొన్నారు.

# రాజన్న ను దర్శించుకున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



వేములవాడ,మార్చి 10,(నిజం చెపుతాం) వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని సోమవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి దర్శనం తర్వాత అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేను ఆలయ అధికారులు అర్చకులు ఘన స్వాగతం పలికారు. అందరిని చల్లంగా చూడు స్వామి అంటూ స్వామివారిని వేడుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.వారి వెంట ఫోటోకాల్ ఏఈఓ జి అశోక్, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ లు ఉన్నారు.

# సూర్యాపేట జిల్లా నూతనఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన సిఐ జి. చరమంద రాజు



హుజూర్ నగర్ మార్చి 10 నిజం చెపుతాం న్యూస్ సూర్యాపేట జిల్లా నూతన ఎస్పీ . కె.నరసింహ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన హుజూర్ నగర్. సీఐ జి. చరమంద రాజు మరియు సర్కిల్ సబ్. ఇనస్పెక్టర్స్

# డాక్టరేట్ అవార్డు పొందిన సహాయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు టంకరి శివప్రసాద్ యాదవ్...







ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 10 (నిజం చెపుతాం)సహాయ ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ స్థాపించి తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, ఢిల్లీ లాంటి రాష్ట్రాల్లో దాదాపుగా 5000 మందికి పైగా రక్త దానాలు, తెల్ల రక్త కణాల దానాలు, ప్లాస్మా దానాలు, ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి ఎంతో మంది ప్రాణాలు కాపాడటం జరిగింది. ఇలాంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేయడానికి గుర్తించినటువంటి గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ (గ్లోబల్ హ్యూమన్ పేస్ యూనివర్సిటీ)వారు తమిళనాడు రాష్ట్రంలోని ఊటీ లో గల "హెచ్,ఎ,డి,పిబిరిసోర్సు సెంటర్ ఫర్ ట్రైబల్ కల్చర్(హెచ్ ఏ డి పి రిసోర్సెస్ సెంటర్ ఆఫ్ ట్రైబల్ కల్చర్)" హాల్లో "రామచంద్రపుర్" గ్రామం, మహబూబ్ నగర్ జిల్లా తెలంగాణ రాష్ట్రానికి చెందిన "సహాయ ఫౌండేషన్" వ్యవస్థాపక అధ్యక్షులు "టంకరి శివప్రసాద్ యాదవ్"కి గౌరవ "డాక్టరేట్" ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో "గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ" చైర్మన్ డా.పి.మన్యుయల్ గారు, వైస్ ఛాన్సర్( వైస్ ఛాన్సర్) ఫార్మర్ జడ్జ్ డా.కె.వెంకటేషన్, డైరెక్టర్ డా.ఎం.రామచంద్ర, జాయింట్ డైరెక్టర్ డా.ఆరిఫుద్దీన్ తమిళనాడు రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ కలెక్టర్ కె.సంపత్ , ఊటీ ఎమ్మెల్యే.ఆర్.గణేష్ , కౌన్సిల్ మైన్మర్ ప్రొఫెసర్.డా.జె.రంగరాజన్ , డిప్యూటీ పోలీస్ కమిషనర్ కె.మనోహర్ , కోయంబత్తూర్ రిటైర్డ్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ రామచంద్రన్ , ఇండియా ఎర్త్ క్లాసిక్ విన్నర్ డా.జయ మహేష్ మైన్మర్ డి,బి,యు ఇంటర్నేషనల్ కాలేజ్ చైర్మన్ టిన్ జాన్ క్యావ్ , గ్రీన్ వాలే ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ వి.ఆర్.ద్రావీయం , డైరెక్టర్ ఫ్రీవ్ట్ మార్ హన్, ఇండియన్ ఇంప్రూవ్మెంట్ ట్రస్ట్ జాయింట్ డైరెక్టర్ డా.కె.వలర్ మతి, ఢిల్లీ పబ్లిక్ ఇంటర్నేషనల్ స్కూల్ సౌత్ ఇండియా డైరెక్టర్ ఎ.రామకృష్ణ , పాండిచ్చేరి పోలీస్ ఎస్పీ డా.ఎన్.రామచంద్రన్ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నేషనల్ కమిషనర్ డా.కె.సుకుమారా ,మరియు ఈ కార్యక్రమంలో జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రజావాణి నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 10 (నిజం చెపుతాం)నేడు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ . శ్రీ. రావుల గిరిధ ఐపిఎస్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలుసూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 09 మంది ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్సైలకు మరియు సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలియజేశారు.ప్రజావాణిలో మొత్తం 09 ఫిర్యాదులు,06,భూ ఫిర్యాదులు 02, పరస్పర గొడవలు ఫిర్యాదులు,01- భార్య భర్తలు ఫిర్యాదు లు ఉన్నాయి

# ముఖ్యమంత్రి సమక్షంలో ఎమ్మెల్యే ఎమ్మెల్సీ నామినేషన్లు దాఖలు



తుంగతుర్తి మార్చి 10 నిజం చెపుతాం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా నామినేషన్ పత్రాలను సోమవారం దాఖలు చేసిన అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, విజయశాంతి నామినేషన్ దాఖలు చేసిన సీపీఐ అభ్యర్థి నెల్లికంటి సత్యం నామినేషన్ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రోడ్లు భవన శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు సీపీఐ నేతలు పాల్గొన్నారు

# సావిత్రబాయి పూలేకి జన్మదిన శుభాకాంక్షలు




నేరేడుచర్ల, మార్చి 10 నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల పట్టణ పరిధిలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలుబీసీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు అణగారిన వర్గాలకు విద్యనందించేందుకు తన జీవితాన్ని అంకితం చేసిన సావిత్రిబాయి పూలే 128వ జయంతి వేడుకలు నేరేడుచర్లలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాలికా విద్యకు ఎల్లవేళలా అండగా నిలిచిన మహిళ చైతన్యమూర్తి సావిత్రబాయి పూలే అన్నారు. సమాజంలో రుగ్మతలను తొలగించేందుకు విశేష కృషి చేశానన్నారు. అట్టడుగు వర్గాల్లో విజ్ఞానాన్ని నింపడం కోసం సర్వస్వం త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకుడు చిలకరాజు శ్రీను, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు - నియోజకవర్గ రాపోలు నవీన్‌కుమార్, నాయకులు కొమ్రరాజు వెంకట్, భరత్, ధనమూర్తి, వెంకట్, వివేక్, సుందరయ్య, ఉదయ్, తదితరులున్నారు.

# టిడిపి నాయకురాలు పుల్లమ్మ ఆశయ సాధన కొరకు కృషి చేయాలి టిడిపి



హుజూర్ నగర్ మార్చి 10 నిజం చెపుతాం న్యూస్ తెలుగుదేశం పార్టీ పట్టణ మహిళా నాయకురాలు గుండెబోయిన పుల్లమ్మ (77) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఆమె భౌతిక కాయం పై టిడిపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పుల్లమ్మ ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మండవ వెంకటేశ్వర్లు గౌడ్, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి , మఠంపల్లి మండల అధ్యక్షుడు బానోతు నాగేశ్వరరావు నాయక్, ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు భూక్య రవి నాయక్, మృతురాలి కుమారుడు టి ఎన్ టి యు సి రైస్ మిల్లు డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు గుండెబోయిన వెంకన్న యాదవ్ గుండెబోయిన బాలాజీ గుండెబోయిన శ్రీనివాస్ కుమార్తె లక్ష్మిబంధువులు తదితరులు పాల్గొన్నారు

# తుంగతుర్తిలో సావిత్రిబాయి పూలే వర్ధంతి



తుంగతుర్తి మార్చి 10 నిజం చెపుతాం తుంగతుర్తి నియోజకవర్గం మండల కేంద్రంలో సోమవారం చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 128 వర్ధంతి కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకొని ఆ మహనీయురాలని పూలమాలతో ఘనంగా వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతకుంట్ల వెంకన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తుంగతుర్తి మండల పార్టీ అధ్యక్షులు దొంగలు గోవర్ధన్ మాజీ సర్పంచ్ మిట్ట గడుపులఅనూక్ స్టేట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొండ రాజు ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు మాచర్ల అనిల్ సీనియర్ నాయకులు కలకోట్ల మల్లేష్ మండల నాయకులు మంగళపల్లి నాగరాజు మాజీ సర్పంచ్ జనార్ధన్ మిరియాల నాగయ్య శ్రీను వేణు ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సావిత్రిబాయి పూలే ఘనంగా వర్ధంతి వేడుకలు




హుజూర్ నగర్ మార్చి 10 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆఫీస్ నందు సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం టౌన్ అధ్యక్షులు గోవిందరావు మాట్లాడుతూ స్త్రీల విద్యాభివృద్ధికి, వారి హక్కుల కోసం కృషి చేసిన వీర మహిళ, భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని రచయిత్రి సావిత్రి భాయి పూలే వర్ధంతి సందర్భంగా వారికీ ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ గౌరవ సలహాదారు కొలపాటి వెంకటేశ్వరరావు టౌన్ ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి బండి నాగేశ్వరరావు. కర్నే కృష్ణ మామిడి సోమయ్య. బాలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# నిజాయితీ చాటుకున్న కోదాడ ఆర్టీసీ డ్రైవర్ రాంబాబు




కోదాడ, మార్చి 10 (నిజం చెపుతాం) కోదాడ ఆర్టీసీ బస్ డిపో కి చెందిన డ్రైవర్ జె. రాంబాబు కోదాడ నుండి వయా మాచర్ల నుంచి హైదరాబాదు సర్వీస్ చేస్తుండగా మాచర్లలో సిహెచె నరసింహారావు అనే ప్రయాణికుడు ఎక్కి హైదరాబాద్ లో దిగినాడు.దిగే క్రమంలో తన బ్యాగుని మర్చిపోయి వెళ్ళిపోయాడు బ్యాగును గమనించిన ఆర్టీసీ డ్రైవర్ రాంబాబు హైదరాబాద్ మహాత్మ గాంధీ బస్ స్టేషన్ లో ఆర్టీసీ ఎస్ఎం సెక్యూరిటీ సిబ్బందికి అందించగా వారు బ్యాగు తెరిచి చూడగా లాప్ టాప్,లక్ష రూపాయల నగదు గమనించారు బ్యాగ్ లో వేరే వాళ్ళ కాంటాక్ట్ నెంబర్ ద్వారా సంబంధిత వ్యక్తి కాంటాక్ట్ నెంబరు సేకరించి ఫోన్ చేసి తనకి తన డబ్బులను వస్తువులను అప్పగించడం జరిగింది.బాధ్యతతో బ్యాగు తీసుకొచ్చి అప్పజెప్పిన కోదాడ ఆర్టీసీ డ్రైవర్ రాంబాబును ఆర్టీసీ కోదాడ డిపో మేనేజర్ డి.శ్రీహర్ష ,సిబ్బంది,పలువురు ప్రయాణికులు అభినందించారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి




హుజూర్ నగర్ మార్చి 10 నిజం చెపుతాం న్యూస్హోలీ క్రాస్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఉదయ్ కుమార్ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని హెూలీ క్రాస్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు మాడుగుల ఉదయ్ కుమార్ అన్నారు. హుజూర్ నగర్ మండలం లింగగిరి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఇటీవల సూర్యాపేటలో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా యోగా పోటీల్లో ప్రథమ బహుమతి పొందిన సి హెచ్ ఓ పద్మను శాలువా, మెమెంటోతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళాభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. నేటి సమాజం లో ప్రభుత్వ, ప్రైవేట్, రాజకీయ, పారిశ్రామిక రంగాల్లో ఎంతో మంది మహిళలు తమ ప్రతిభ చాటుతున్నారని కొనియాడారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలు యోగా ప్రాముఖ్యతను తెలుసుకుని ఆచరిస్తున్నాయని, యోగాతో మానసిక, శారీరక వికాసం కలుగుతుందని పేర్కొన్నారు. పీహెచ్ సీ వైద్యుడు డి ఆర్.యశ్వంత్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి మగవాడి విజయం వెనుక ఒక స్త్రీ ఉంటుందని, తల్లి, చెల్లి, భార్య, స్నేహితురాలు ఇలా అన్ని బాధ్యతలు మోస్తూ సమాజాన్ని ముందుకు నడిపిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ. పద్మ, పీహెచ్ఎన్ఓ. నూర్జహాన్ బేగం, సూపర్ వైజర్ పద్మ,ఇందిరాల రామకృష్ణ , రత్న మేరి, యరగాని శివ, జి.రమేష్, ప్రియాంక విజయశ్రీ, ఝాన్సీ, ఆశా కార్యకర్తలు, హెూలీ క్రాస్ ఫౌండేషన్ సంస్థ సభ్యులు గుండు ఉపేందర్, చిడిపి పుష్పరాజ్, ఎం. వెంకటయ్యవినోదరావు పాల్గొన్నారు

# ఎయిమ్స్ ఒలంపియాడ్ హంట్ టాలెంట్ టెస్ట్ లో గ్రీన్ ఉడ్ విద్యార్థుల ప్రతిభ

హుజూర్ నగర్ మార్చి 10 నిజం చెపుతాం న్యూస్ నేషనల్, స్టేట్,జోనల్ స్థాయి ర్యాంకులు పొందిన విద్యార్థులను అభినందించిన పాఠశాల చైర్మన్ తుమ్మ సరిత రెడ్డి గత నెల ఎయిమ్స్ ఒలంపియాడ్ హంట్టాలెంట్ టెస్ట్ వారు రెండు విభాగాలుగా నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో పట్టణానికి చెందిన గ్రీన్ వుడ్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రదర్శనను కనబరిచారు. ఆదివారం హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియం లో టాలెంట్ టెస్ట్ లో నేషనల్,రాష్ట్ర,జోనల్ స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అవార్డు ప్రధాన చేశారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాల చైర్మన్ తుమ్మ సరిత మరెడ్డి విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.అవార్డులు సాధించిన విద్యార్థులు కె. ప్రహర్ష జి.రిషిక,సనివిక ప్రజ్ఞ,అరిష్ రెడ్డి,జయ ఆదిత్య,పీ.సారిక, ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఏవి కృష్ణారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజారెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఎస్సీ సెల్ గ్రామ కమిటీలు ఎంపిక



నేరేడుచర్ల మర్చి, 10( నిజం చెపుతాం న్యూస్): హుజూర్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఉత్తర్వుల మేరకు, నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకట రెడ్డి ఆదేశాల మేరకు. హుజూర్నగర్ నియోజకవర్గం ఎస్సీ సేల్ అధ్యక్షులు కుక్కల నాగరాజు, నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వూట్కూరి భార్గవ్ సైదులు ఆధ్వర్యంలో మండల పరిధిలోని అన్ని గ్రామల గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కమిటీలను నిర్వహించడం జరుగుతుంది. మండల పరిధిలోని పత్తేపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ ఎస్సీ.సెల్. అధ్యక్షుడిగా చిత్రం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా ఒగ్గు వీరబాబు , ఉపాధ్యక్షులుగా ఓట్టెపు ఉపేందర్ ,, కార్యదర్శి చిత్రం రవి,సలహాదారులు సిద్ధపంగా ప్రవీణ్ ,ని నియమిస్తూ నియామక పత్రాన్ని కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వూట్కూరి భార్గవ్ సైదులు మండల ప్రధాన కార్యదర్శి పెదపంగా అజయ్ నియామాక పత్రం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫతేపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నూకల రామ్ రెడ్డి , వెంకట్ రెడ్డి , సోమిరెడ్డి కె , అలుగుబెల్లి సైదిరెడ్డి , సీనియర్ నాయకులు మచ్చ గోపాల్, మారయ్య , మహేష్ , కర్ణాకర్ , ప్రదీప్ , జీవన్ , దార వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ధూళిపాల శ్రీనివాస్ నియామకం

హుజూర్ నగర్ మార్చి 10 నిజం చెపుతాం న్యూస్నియాక పత్రం అందిస్తున్న మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య పటేల్తెలంగాణ రాష్ట్రం మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా ధూళిపాల శ్రీనివాసరావు నియమిస్తూ హైదరాబాదులోని రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు అధ్యక్షులు కొండా దేవి పటేల్ మున్నూరు కావ సంఘం రాష్ట్రఉపాధ్యక్షులు బాజినేని రాజేందర్ గారు , మున్నూరు కాపు సంఘం హైదరాబాద్ నగర అధ్యక్షులు ఆర్ వి మహేందర్ కుమార్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లేపల్లి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కొండా దేవయ్య పటేల్ మాట్లాడుతూ సోమవారం రాష్ట్ర కార్యాలయంలో మున్నూరు కాపు సంఘం ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేసి ధూళిపాల శ్రీనివాసరావు మున్నూరు కాపు పట్టణ అధ్యక్షుడిగా, జిల్లా స్థాయిలో పనిచేస్తూ రాష్ట్రస్థాయిలో గుర్తింపు సంపాదించారన్న విషయాన్ని చర్చించి. రాష్ట్ర ఉపాధ్యక్షుడు గా నియమించాలని ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఈరోజు నుంచి శ్రీనివాసరావు గారిని రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమిస్తున్నామన్నారు. అనంతరం మున్నూరు కాపుల సమస్యలపై ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్స్ లో మున్నూరు కాపు ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ముందూరుకాపులకు కార్పొరేషన్ ఇస్తానని ప్రకటించి సొసైటీ చేసి ఇప్పటివరకు కార్పొరేషన్




ఫండ్స్ కనీసం 3000 కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా ప్రతి జిల్లా కేంద్రంలో రెండు ఎకరాల భూమి బాల బాలికల హాస్టల్ కోసం ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వలేదు అన్నారు. క్యాబినెట్లో ముందూరుకాపులకు ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 40 లక్షల పైగా మున్నూరుకాపులు ఉండగా 13 లక్షలు ఉన్నట్లు ప్రభుత్వం చూపిస్తుందన్నారు. మున్నూరు కాపుల బలం నిరూపణ కొరకు హైదరాబాదులో ఆత్మగౌరవ సభ ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం నూతనంగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ధూళిపాల శ్రీనివాసరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులకు, రాష్ట్ర కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ రాష్ట్రస్థాయిలో మున్నూరు కాపుల బరోపేతం కోసం తన శక్తి మేరకు పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సినీ హీరో ఆవుల కిరణ్ పాల్గొన్నారు

# శ్రీ దేవల్ బాలాజీ వేంకటేశ్వర దేవాలయంలో బ్రహ్మోత్సవాలు

కోదాడ రూరల్ న్యూస్ బండ పాలెం,( తమ్మర) మార్చి 10 ( నిజం చెపుతాం )మన తెలంగాణా రాష్ట్రంలోని సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మున్సిపల్ పరిధిలో మూడో వార్డు తమ్మర బండ పాలెం గ్రామం( బండ పాలెం ) నందు కొన్ని శతాబ్దాలుగా కొలువై ఉన్న శ్రీ దేవల్ బాలాజీ వేంకటేశ్వర దేవాలయంలో ఈనెల అనగా మార్చి 11వతేదీ నుండి16వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభము కానున్నవి. ముఖ్యమైన కార్యక్రమాలు.11/3/2025 న విష్వక్సేన ఆరాధన, ధ్వజారోహణము మొదలగునవి, 12 – 03–25 న ఉదయం10గంటలకు సంతానార్థము ఇచ్చే"గరుడ ప్రసాదము"కార్యక్రమమును భక్తులు సద్వినియోగ పరచుకోగలరు. ది.14/3/2025 శుక్రవార%శీ% నాడు రాత్రి 8గంటలకు"ఎదుర్కోళ్ళు",9గంటలకు శ్రీవారి వార్షిక""కల్యాణోత్సవం "గలదు.15/3/2025న సాయంకాలం 7గంటలకు గరుడ సేవ ఉండును.16/3/2025 న మధ్యాహ్నం



మహా పూర్ణాహుతి, చక్రతీర్థం, సాయంకాలం ధ్వజావరోహణం, శ్రీ పుష్పయాగం, సప్తావరణం, పవళింపు సేవతో ఉత్సవ పరిసమాప్తి మున్నగు కార్యక్రమాలు జరుగును. భక్తమహాశయులెల్లరు పెరుమాండ్లను సేవించి తరించగలరనీ




అర్చకులు,ముడుంబై రామలక్ష్మణ ఆచార్యులు తెలుపారు. పూర్తి వివరాలకు ఈ నెంబర్ 9848582299 ను సంప్రదించగలరు.

# కె.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ అవగాహన సదస్సు

కోదాడ రూరల్ న్యూస్, మార్చి 10 ( నిజం చెపుతాం )సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణ ప్రాంతంలో గల కె ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. హదాసరాణి గారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇండియన్ అకాడమీ ఆఫ్ కాంపిటిటివ్ ఎగ్జామ్స్ ( ఐఏసిఈ ) నుండి డి. మహిత హాజరయ్యి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు కష్టపడి చదివితే ప్రభుత్వ రంగంలో, ప్రయివేటు రంగంలో అనేక ఉపాధి అవకాశాలు పొందవచ్చును. టెక్నాలజీ ఉపయోగించుకొని విద్యార్థులు అనేక అవకాశాలు పొందవచ్చని అని వారు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. చందా



అప్పారావు మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

**- విశ్వకర్మ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నారోజు శివశంకరాచారి...**

మాడ్గుల మార్చి 10 (నిజం చెపుతాం):మాడ్గుల మండలం అవురుపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో కాలజ్ఞాన సృష్టికర్త శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్టకు విశ్వకర్మ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నారోజు శివశంకర్ చారి ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానం భావితరాలకు ఆదర్శమని కొనియాడారు.త్వరలోనే స్వామి వారి విగ్రహాన్ని ప్రతిష్టించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యక్షులు జగదీష్ ,శ్రీనివాస్,కార్యదర్శి కొండలచారి,కోశాధికారి కొండలాచారి విశ్వకర్మ సంక్షేమ సంఘం సభ్యులు కైలు శ్రీను, శ్రీను,వెంకటేష్,దినేష్, బ్రహ్మచారి,కనకాచారి,మాజీ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# గంట్లవెల్లి గ్రామంలో ప్రభుత్వ భూమి ఇళ్ల స్థలాలకు లేక క్రీడా స్థలాలకు కేటాయించాలని ఆర్ డి ఓ కు వినతి పత్రం ఇచ్చారు

షాద్ నగర్ నిజం చెపుతాం మార్చ్ 10 ఫరూక్ నగర్ మండలం గంట్లవెల్లి గ్రామంలో సర్వేనెంబర్ 2 ( రెండు)లో 7:00(ఏడు ఎకరాల) భూమి ప్రభుత్వ భూమి, అధికారులు గుర్తించినందుకు గాను, గ్రామ యువకులు అధికారులను అభినందిస్తూ.. గ్రామంలో పేదలకు ఇండ్ల స్థలాలు, ఇవ్వాలని మరియు యువకులకు క్రీడ మైదానాలకు గాను ఇవ్వాలనిసిందిగా సోమవారం షాద్ నగర్ ఆర్డి ఓ కు గంట్ల వెల్లి గ్రామ యువకులు వినతిపత్రం ఇచ్చారు. వినతి పత్రం ఇచ్చిన, అనిల్ కుమార్, నరసింహులు, కృష్ణ, రాజు, శ్రీకాంత్, యాదగిరి, ముస్తఫా నాగేష్, బాలరాజు తదితరులు యువకులు పాల్గొన్నారు.





# అనుమతులు ఒకచోట నిర్మాణాలు మరోచోట



మాడ్గుల మార్చి 10 (నిజం చెపుతాం): మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామ శివారులో వాగు భూమిని కబ్జా చేసి నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న మిర్చి ఫ్యాక్టరీ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని సోమవారం గ్రామస్తులు తహసిల్దార్ వినయ్ సాగర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ శివారులోని సర్వేనెంబర్లు 389, 392 ల పక్క నుండి వాగు స్థలం ఉందని వారు వివరించారు.ఫ్యాక్టరీ యజమాని వాగు స్థలాన్ని కబ్జా చేయడమే కాక 392లో నిర్మాణానికి అనుమతులు తీసుకొని 389 లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నట్లు వారు తెలిపారు.వాగు కబ్జా చేయడమే కాకుండా అనుమతి ఒక నెంబర్ లో తీసుకొని రెండు నెంబర్లలో నిర్మాణాలు చేపడుతున్న ఫ్యాక్టరీ నిర్మాణాన్ని వెంటనే నిలుపుదల చేసేలా చర్యలు తీసుకోవాలని, ఆ సర్వే సర్వే నెంబర్లును సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని వారు తహసిల్దార్ కు ఇచ్చిన వినతి పత్రం లో కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన తాసిల్దార్ వినయ్ సాగర్ విచారణ చేపట్టి ఫ్యాక్టరీ నిర్మాణాన్ని నిలుపుదల చేసి ఫ్యాక్టరీ యజమాన్యంపై చర్య తీసుకుంటామని వారికి హామీ ఇచ్చినట్టు జగదీష్ చెప్పారు.

# అప్పారెడ్డి పల్లిలో ప్రారంభమైన లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

మాడ్గుల, మార్చ్ 10( నిజం చెపుతాం):సుదర్శన కృష్ణ ఫౌండేషన్,గ్రామ పుర ప్రముఖుల ఆధ్వర్యంలో ఈ నెల10 నుండి 14 వరకు అంగరంగ వైభవంగా నిర్వహించే బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు అభిషేకం,అలంకరణ 9 గంటలకు గరుడ హెూమం సాయంత్రం ఏడు గంటలకు స్వామివారి కల్యాణోత్సవం బుధవారం ఉదయం



గోత్రనామాలతో పూజ,9 గంటల నుండి ఏడు గంటల వరకు చిన్న రథం ఊరేగింపు తదితర కార్యక్రమాలలో గ్రామ ప్రజలు,పరిసర గ్రామాల ప్రజలు పూజా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలని సుదర్శన కృష్ణ ఫౌండేషన్ చైర్మన్ గౌరవరం వెంకటరెడ్డి కోరారు.

# తీవ్ర నష్టాల్లో పసుపు పంట రైతులు



నిర్మల్ జిల్లా,స్టాఫ్ రిపోర్టర్, మార్చి10(నిజం చెపుతాం) రైత్తన్నలు ఎన్నో ఆశలు పెట్టుకొని పండిస్తున్న పసుపు పంట తీవ్ర నష్టాల పాలు చేస్తుంది. రైతన్నలు పసుపునే ముఖ్య పంటగా వండిస్తారు. అలాంటి పసుపు పంట రైతులను ఊరించి ఉసురుమనిపించింది.గిట్టుబాటు బాటు ధర లేక రైతులు చాలా నష్టపోతున్నారు. గత సంవత్సరం 15000₹ నుండి17000₹ ఉండటం, నిజామాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ లో కేంద్రం పసుపు బోర్డు ప్రకటనతో ఈ సారి రైతులు అప్పుచేసి మరి విత్తనం, ఎరువులు, మందులు వాడి అధిక విస్తీర్ణం లో పసుపు పంటను సాగు చేసారు. కానీ ఈ సారి 8000₹నుండి 9500₹ మధ్య ఉండటంతో రైతులు చాలా నష్టపోతున్నారు. నిర్మల్ జిల్లాలోని లక్ష్మణచందా, మామడ, సారంగాపూర్, దిలావర్పూర్ మండలాల్లోని రైతులు పసుపు పంటను ఎక్కువగా సాగు చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేస్కొని, పసుపు పంటకు మద్దతు ధర ప్రకటించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

# వెంకటేశ్వర స్వామి వారిని దర్శచించుకున్న యం.ఎల్.ఎ మహేష్ రెడ్డి



నిర్మల్ జిల్లా,స్టాఫ్ రిపోర్టర్, మార్చి10(నిజం చెపుతాం) మామడ మండలం పొన్కల్ గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మల్ యం.ఎల్.ఎ మహేశ్వర్ రెడ్డి దర్శించుకున్నారు. సోమవారం ఆలయంలో జరిగిన సుదర్శన చక్రం,రాజ గోపురం ప్రతిష్టాపన కార్యక్రమంలో అయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆయనతో పాటు మాజీ యం.ఎల్.ఎ నల్ల.ఇంద్రకరణ్ రెడ్డి,నాయకులు సత్యనారాయణగౌడ్,బి.జె.పిమండల అధ్యక్షులు రంజిత్ మండల నాయకులు ఉన్నారు

# ఆలయానికి రూ. 1,01,116 లక్షల విరాళం అందించిన శ్రీదేవి శ్రీహరి రావు దంపతులుశ్రీ.



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చ్ 10 ( నిజం చెప్పుతాం )మామడ మండలం పొన్కల్ గ్రామంలోని శ్రీ మహాలక్ష్మి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ సుదర్శన చక్ర సహిత రాజగోపుర కలశ ప్రతిష్టాపన వేడుకలకు డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి రూ. 1,01,116 లక్షలు విరాళం అందించారు. స్వామి వారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు భుజంగా శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ లింగన్న ,ఏనుగు లింగారెడ్డి ,సామ వికాస్ రెడ్డి,కాళగిరి గంగారెడ్డి, బాపయ్య ,ప్రతాప్ రెడ్డి ,ఏనుగు లింగ రెడ్డి సల్కం శేఖర్ ,రెడ్డి నర్సారెడ్డి ,ఉమేష్ రెడ్డి,మాజీ సర్పంచ్ బూమేష్,కర్ణాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు ,

# మహిళా హక్కుల తొలి గొంతుక సావిత్రి బాయి పూలె

### - మాత రమా సావిత్రి భాయి సొసైటీ అధ్యక్షురాలు గోంటిముక్కుల లక్ష్మి

తలమడుగు మార్చి 10 ( నిజం చెబుతాం ) : నేటి మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక సావిత్రి భాయి పూలే అని ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని మాత రమా సావిత్రి బాయి సొసైటీ అధ్యక్షురాలు గోంటిముక్కుల లక్ష్మి ఓ ప్రకటన లో తెలిపారు తలమడుగు మండల కేంద్రం లో సావిత్రిబాయి పూలే వర్ధంతి నిర్వహించడం జరిగింది ముందుగా పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భం మాత రమా సావిత్రి భాయి సొసైటీ అధ్యక్షురాలు గోంటిముక్కులా లక్ష్మి మాట్లాడుతూ సావిత్రిబాయి త్యాగనిరతిని వ్యక్తిత్వ వికాసాన్ని ప్రతి మహిళ అలవర్చుకోవాలి సావిత్రిబాయి నిమ్నవర్గాల అభ్యున్నతికి కృషి చేశారని ఆనాటి సమాజంలోనే ఎన్నో వ్యయ ప్రయాసలకు ఒడ్చి చదువుకోని ఉపాధ్యాయ వృత్తి చేపట్టి ఆదర్శంగా నిలిచారన్నారు.విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మి దేశంలోనే తొలి బాలికల పాఠశాల ను ప్రారంభించిన విద్యావేత్త, పితృస్వామ్యానికి వ్యతిరేకం పోరాడిన దిశాలి స్త్రీ వ్యతిరేక కట్టుబాట్లను దిక్కరించి స్త్రీ హక్కుల కై నినదించరు ఆకలి గొన్న వారికి కడుపునింపిన అన్నపూర్ణ గా అణగారిన వర్గాల గుండె ఘోషగా నిలిచారాని తెలిపారు పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో ముందుకు దూసుకువెళ్తున్నారంటే అది సావిత్రిభాయి ఆనాడు వేసిన సాహసోపేతమైన పోరాటంతోనే సాధ్యమైందన్నారు స్త్రీల విద్యాభివృద్ధికి, సమాజంలో అసమానతలపై అలుపెరగని పోరాటం చేసిన సావిత్రి బాయి ని ప్రతి మహిళా గుర్తుంచుకొని గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతయినా ఉంది తెలిపారు.ఈ కార్యక్రమం లో సొసైటీ మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే కసిరెడ్డిని కలిసిన రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గ్యార నరసింహ..



మాడ్గుల మార్చి 10( నిజం చెపుతాం): రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడిగా మాడ్గుల మండలం సుద్దపల్లి గ్రామానికి చెందిన గ్యార నరసింహ ఇటీవల నియమితులయ్యారు.ఈ మేరకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలవగా శాలువతో సత్కరించి పూల బోకే అందజేసి ఆయనను అభినందించారు.అదేవిధంగా టిపిసిసి కార్యదర్శి సూదిని రాంరెడ్డిని,మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డిని వారి నివాసాలలో మర్యాదపూర్వకంగా కలవగా శాలవతో సత్కరించి అభినందనలు తెలిపినట్టు ఆయన చెప్పారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసి సి కార్యదర్శి సూదిని రాంరెడ్డి,మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కిషన్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పంది పెంటయ్యలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.నా మీద నమ్మకంతో రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పజెప్పినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను,ఎస్సీ వర్గానికి ప్రభుత్వం అందజేస్తున్న రాయితీ పథకాలపై ఎస్సీ సామాజిక వర్గానికి ఎప్పటికప్పుడు తెలియజేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్,ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు నగారి గారి ప్రీతం,టిపిసిసి కార్యదర్శి సూదిని రాంరెడ్డి,రంగారెడ్డి జిల్లాఎస్సీ సెల్ అధ్యక్షుడు పంది పెంటయ్య,మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి లు తదితరులు నూతనంగా నియమించబడ్డ రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్,ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, గుర్రం కేశవులు, కాట్ల యాదయ్య గౌడ్, కొప్పుల జగన్ గౌడ్,రమణారెడ్డి, దేవరకొండ శ్రీనివాసులు, కొప్పుల శేఖర్ గౌడ్,సాయిలు, రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ కల్వకుర్తి నియోజకవర్గ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

### - కలెక్టర్ అభిలాష అభినవ్






నిర్మల్ కలెక్టరేట్ మార్చి 10 ( నిజం చెబుతాం) మహిళలు అన్ని రంగాలలో ముందుండి పై చేయి సాధించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు సోమవారం రోజున యువజన సర్వీసులు మరియు క్రీడా శాఖ నిర్మల్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమె క్రీడా పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ " యత్ర నారియప్త పూజ్యాతే రమాంత్తే తత్ర దేవత " ఎక్కడైతే స్త్రీలు నివసిస్తారో అక్కడ దేవతలు సంచరిస్తారు అని కలెక్టర్ తెలిపారు ఈ పోటీ ప్రపంచంలో పురుషులకు దీటుగా మహిళలు తన శక్తి సామర్థ్యాలను నైపుణ్యాలను బయటకు తీసి అన్ని రంగాలలో ముందు ఉండి విజయాలను సాధించాలని ఆమె ఆకాంక్షించారు క్రీడలు ఆరోగ్యానికి ఆనందదాయకంగా ఉంటాయని ఆమె అభిప్రాయపడ్డారు క్రీడల ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుందని మహిళలు అన్ని రంగాలలో సమాన హక్కులు పొందాలని ఆమె అభిప్రాయపడ్డారు మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆమె తెలిపారు అనంతరం జెండా ఊపి క్రీడా పోటీలు ప్రారంభించారు మహిళలలతో కలిసి టెన్నిస్ క్యారం ఆటలను ఆడారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్న కళ్యాణి, జిల్లా యువజన సర్వీసుల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, డి ఆర్ డి ఓ పిడి విజయలక్ష్మి, ఉద్యాన శాఖ అధికారి రమణ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు స్పోర్ట్స్ అకాడమీ ఫౌండర్స్ నందకుమార్, పోతన్న, కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ధై నందిని జీవితంలో ఆరోగ్యం ఎంతో ముఖ్యం

### - నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్







నిర్మల్ కలెక్టరేట్ మార్చి 10( నిజం చెబుతాం ) ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించకుండా రోజువారి దినచర్యలో భాగంగా మహిళలందరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.హాహాసోమవారం కలెక్టర్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగుల ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. మహిళల ఆరోగ్యంపై అవగాహన పెంచడానికి, అలాగే వారి సంక్షేమాన్ని మెరుగుపరచడానికి వైద్య శిబిరం ఎంతో సహాయపడుతుందని కలెక్టర్ అన్నారు. బీపీ, కంటి, రక్తపరీక్షలు, వైద్య సేవలు అందించడం మహిళా ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణలో కీలకమైనవని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో మహిళల సాధారణ ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి, అవసరమైన చికిత్సలను అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం వైద్యులు కలెక్టర్ కు బిపి, రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ మహిళా శక్తి క్యాంటీన్లో వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన టి స్టాల్ కలెక్టర్ సందర్శించారు. హాహాహా కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. రాజేందర్, డి ఆర్ డి ఓ విజయలక్ష్మి, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు అశోక్ కుమార్, శంకరయ్య, డి పి ఆర్ ఓ విష్ణువర్ధన్, డిసిఎచ్ ఎస్ డా. బి సురేష్, ఏవో సూర్యారావు, అధికారులు, సిబ్బంది తదితరులు.

# స్వయం ఉపాధి వైపు యువత అడుగులు వెయ్యాలి

### - మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి



తలమడుగు మర్చి 10 ( నిజం చెబుతాం ) : తలమడుగు మండలం కొడద్ గ్రామంలో గల సంగర్తి అశోక్ స్వయం ఉపాధి లో భాగంగా కిరాణా జనరల్ స్టోర్ ని ప్రారంభించరు దీనికి ముఖ్య అతిథి గా మండల మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి హాజరు అయ్యారు వారు మాట్లాడుతూ యువత ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేస్తూనే మరో వైపు స్వయం ఉపాధి వైపు అడుగులు వెయ్యాలని రోజు రోజుకి ఆర్థిక అవసరాలు పెరుగుతున్నయాన్ని స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ముందుకు వెళ్ళవచ్చు అని తెలిపారు ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ ని శాలువా తో సత్కరించారు అలాగే అదే గ్రామానికి చెందిన కంటిక సత్యనారాయణ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారిని పరామర్శించి ధైర్యం ఇచ్చారు ఆర్థికంగా అండ ఉంటనని తెలియజేసి వైద్యం గురించి అరా తిశారు ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ కళ్యాణం లక్ష్మీ రాజేశ్వర్ గ్రామ మాజీ సర్పంచ్ సాకి అనంద్ మాజీ ఎంపిటిసి వెంకన్న యాదవ్ కోఆప్షన్ మాజీ మెంబర్ బాబుఖాన్ నాయకులు దేవిదాస్ సుదర్శన్ గంగన్న తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయనిది నిరుపేదలకు వరం

– డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు

నిర్మల్ డివిజన్ ప్రతినిది10,(నిజం చెపుతాం) ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు గారు అన్నారు. నిర్మల్ నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన 15 మంది లబ్ధిదారులకు సోమవారం జిల్లా కేంద్రంలోని డీసీసీ క్యాంప్ కార్యాలయంలో చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన, ప్రజా పాలన అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అబ్దుల్ హాది,వివిధ మండల పార్టీ అధ్యక్షులు భుజంగా శ్రీనివాస్ రెడ్డి,ఓడ్నాల రాజేశ్వర్ ,బొల్లోజి నర్సయ్య ,ఆలయ కమిటీ చైర్మన్ గంగోని బూరాజ్,కొండ శ్రీనివాస్ ,ఈటల శ్రీనివాస్,గాజుల రవి కుమార్,నల్లూరి పోశెట్టి ,అయ్యన్నగారి పోశెట్టి ,సభ కలీం ,మజార్ ఖాన్ ,చిరంజీవి ,వొడ్నం నరేంధర్,షెట్పల్లి సంతోష్ ,మల్లాపూర్ ముత్యం,ముత్యం రెడ్డి,సత్యపాల్ రెడ్డి , తదితరులు ఉన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ చెక్కుల పంపిణీ




ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చ్ 10 నిజం చెప్పుతాం
నర్సాపూర్ -%+% మండల కేంద్రంలోని రైతు వేదిక నందు మండల ఆయా గ్రామాల కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనీ 14 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన స్థానిక శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ మరియు లిబీజేఎల్పీ నేత నిర్మల్ శాసన సభ్యులు శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆయా గ్రామాలకి చెందిన కళ్యాణ లక్ష్మి షాది ముభారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో, తహసీల్దార్ , మండల అధ్యక్షులు ఆయా గ్రామాల తాజా మాజీ, ప్రజా ప్రతినిధులు , సర్పంచులు ,ఎంపీటీసిలు, మండల నాయకులు , కార్యకర్తలు , మండల ఆయా సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలతో పాటు కేసులు నమోదు చేస్తాం...

## - అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మార్చి10 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం : మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సిఐ అశోక్ రెడ్డి హెచ్చరించారు. ఆయన తన సిబ్బందితో కలిసి ప్రధాన రహదారిపై వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా పలు వాహనాలను ఆపి, వాహనాల పత్రాలను పరిశీలించారు తాగి వాహ నాలు నడుపుతున్న వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు.రాంగ్ రూట్లో ప్రయాణాలు నేరమని , వాహనదారులు రాంగ్ రూట్లో దొరికితే కేసులు నమోదు చేస్తామన్నారు. వాహనాలకు సంబంధించి అన్ని పత్రాలు కలిగి ఉండాలన్నారు, వాహనాలు నడిపేటప్పుడు మెల్లగా వెళ్లాలని, అతి వేగంతో ప్రయాణిస్తే ప్రమాదాల బారిన పడిన కుటుంబ పరంగా,ఆర్థికపరంగా నష్టపోతారని అన్నారు , వాహనాలు జాగ్రత్తగా నడిపి గమ్యం చేరుకోవాలని వాహనదారులకు సూచించారు. ప్రతీ వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# -సావిత్రి బాయి పూలే సేవలు మరువలేనివి..

## -128వ వర్ధంతి వేడుకల్లో... జిల్లా ఇంచార్జ్ తడికల శివ కుమార్.





చర్ల మార్చి 10(నిజం న్యూస్)భారత దేశ మొదటి ఉపాధ్యాయురాలు ,క్రాంతి జ్యోతి, మాతా సావిత్రి బాయి పూలే 128 వ వర్ధంతి కార్యక్రమాన్ని పార్టీ మండల అధ్యక్షులు కొండా కౌశిక్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన బహుజన సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్ చార్జ్ తడికల శివకుమార్ ముందుగా సావిత్రి బాయి పూలే ను స్మరించుకుంటు ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వేల సంవత్సరాలుగా విధ్యకు దూరమై అజ్ఞానం తో బానిసలు గా బ్రతుకు తున్న మహిళలు,ఎస్సీ, ఎస్టి,బిసి ప్రజలను విధ్య అందించడం ద్వారా బాగుచేయవచ్చు నని భావించి తన భర్తగారైన మహాత్మా జ్యోతి రావు పూలే ద్వారా తాను విధ్యనభ్యసించి...ఆయన ప్రారంభించిన సత్యసోదక్ సమాజ్ సంస్థ ద్వారా గ్రామాలలోకి వెళ్లి విధ్యలేని వారికి విధ్యనేర్పిన మాహా సాధ్వి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు.వితంతు వివాహాలు,అనాధ ఆశ్రమాలు,పాఠశాలలు,హాస్టల్స్ ఎన్నో నిర్వహించి మహారాష్ట్ర లో ప్రభలిన ప్లేగు వ్యాధిగ్రస్తులకు సేవలందిస్తూ అదే వ్యాది సోకి 1897 మార్చి 10 వ తారీఖున మరణించారని అన్నారు ఆఖరిస్వాశ వరకు బహుజన ప్రజల బానిసత్వ విముక్తి కై అవిరళ కృషి చేశారని ఈ సందర్భంగా గుర్తు చేసారు.ఆవిడ ఆశయ సాధన కై బహుజన ప్రజలు విధ్యా,ఉద్యోగ,ఉపాధి, రాజకీయ రంగాల్లో రాణించడం ద్వారా ఆమెకు ఘన నివాళు అందించాల్సిన అవసరం ఉంది అని అన్నారు అనంతరం బహుజన్ సమాజ్ పార్టీ లో వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు బీఎస్పీ పార్టీ తీర్థం దండూరి శ్రీను అమరవాది యశోద రెడ్డి బోడ ప్రశాంతులకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీని పార్టీ నాయకత్వాన్ని నమ్మి బహుజన్ సమాజ్ పార్టీలో చేరిన వారందరికీ పార్టీ నాయకత్వం నిరంతరం అండగా ఉంటుందని బహుజనులు అంతా ఏకమై బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని అందుకు బిఎస్పి పార్టీతో బహుజనలంతా కలిసి రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గండూరి శ్రీను, అమరవాదియశోదరెడ్డి,బోడ ప్రశాంత్ లకు ఆయన పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వాని%శీ%చడం జరిగిందని అన్నారు. పార్టీని పార్టీ నాయకత్వాన్ని నమ్మి పార్టీలో చేరిన వారి కుటుంబాలకు బహుజన్ సమాజ్ పార్టీ నాయకత్వం నిరంతరం అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షులు కొండా చరణ్, భద్రాచలం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్, భద్రాచలం నియోజకవర్గం కార్యదర్శి చల్లగుండ్ల సతీష్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



## - పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మార్చి 10 (నిజం చెపుతాం)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పినపాక నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి 200 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాలాభిషేకం చేయడమైనది ఈ యొక్క కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి మణుగూరు టౌన్ అధ్యక్షులు శివ సైదులు మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సౌజన్య మణుగూరు శివాలయం గుడి చైర్మన్ కూచిపూడి బాబు మణుగూరు మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బత్తినపల్లి బిటిరోడ్డు నిర్మాణ పనులను..వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలి..







## - సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు డివిజన్ కార్యదర్శి..కల్లూరి

చర్ల మార్చి 10 (నిజం న్యూస్ ) అసం తృప్తిగా నిలిపివేసిన బత్తినపల్లి బీటి రోడ్డు నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వర్లు అధికారులకు విజ్ఞప్తి చేశారు సోమవారం. బత్తినపల్లి. బట్టి గూడెం గ్రామాలలో సిపిఐ గ్రామ శాఖ మహాసభ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తిప్పాపురం టు బత్తినపల్లి బీటీ రోడ్డు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని. వర్షాకాలం వస్తే ప్రజలు అనేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వస్తుందని అధికారులు స్పందించి పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా.. సిపిఐకి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సిపిఐది వందేళ్ల చరిత్రని మరో వందేళ్లయిన చెక్కుచెదరకుండా ప్రజాక్షేత్రంలో మన గలుగుతామన్నారు నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు ప్రజలకు సేవలందించేందుకు పురుడు పోసుకున్న పార్టీకి ప్రతినిధులుగా పనిచేయటం అదృష్టంగా కార్యకర్తలు భావించాలన్నారు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ పటిష్టత కోసం శక్తివంచన లేకుండా ఎన్నికైన నూతన కమిటీ నాయకత్వం సభ్యులు కృషి చేయాలని అన్నారు. అనంతరం. బత్తినపల్లి నూతన కమిటీ 21 మందితో ఏర్పాటుచేసి కార్యదర్శిగా కొమరం వెంకటేష్. సహాయ కార్యదర్శిగా కొమరం భుజంగరావు. కొమరం మురళి ఎన్నుకున్నారు. బట్టి గూడెం నూతన కమిటీ 13మందితో ఏర్పాటు చేసుకొని. కార్యదర్శిగా మడకం సుక్కయ్యని సాయం కార్యదర్శిగా మడకం వెంకటేష్ మడివి మహేష్ లను ఏకగ్రీవంగాఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల తాతాజీ. మండల కార్యదర్శి నూప. పోతయ్య. మండల కార్యవర్గ సభ్యులు చల్లా లక్ష్మీనారాయణ. మడకం పెద్ద జోగయ్య మోతయ్య సమ్మయ్య చిన్న జోగయ్య. కల్లూరి సీతారాములు కొమరం చిట్టి కల్లూరి సమ్మయ్య తుర్రం గంగరాజు. మీడియా వెంకట్రావు కల్లూరు సమ్మయ్య కల్లూరి వెంకటేశ్వరరావు నరసింహారావు లక్ష్మీనారాయణ సున్నం శ్రీదేవి. లక్ష్మి. వీరస్వామి. మంగయ్య ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# జూలూరుపాడులో క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించిన కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు లేళ్ల వెంకటరెడ్డి



మార్చి 10 :(నిజం చెపుతాం న్యూస్)వైరా నియోజకవర్గ పరిధిలోనిజులూరుపాడు మండలంలోటీం గరుడ రెడ్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు లేళ్ళ వెంకటరెడ్డి,జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి,జూలూరుపాడు మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు ఓ బి సి మండల అధ్యక్షుడు ఆర్ కె నాయుడు ధర్మరాజుల వెంకటనారాయణ,రామ్ శెట్టి రాంబాబు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్, మిర్యాల కిరణ్ కుమార్, మెంతులకృష్ణ,షఫీ, అజయ్,దినేష్,తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ గా అప్ గ్రేడ్ చేయాలి

## - మాజీ పార్లమెంట్ సభ్యులు మీడియం బాబురావు

## - ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించిన సిపిఐఎం బృందం





భద్రాచలం మార్చి 10 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన భద్రాచలం లో ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలని మాజీ పార్లమెంట్ సభ్యులు మీడియం బాబురావు కోరారు. సోమవారం మీడియం బాబురావు నేతృత్వంలో సిపిఐఎం బృందం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సదుపాయం పై ఆరా తీశారు అనంతరం ఆసుపత్రి సమస్యలపై ఏరియా ఆసుపత్రి సూపరిటెంట్ ముదిగొండ రామకృష్ణాతో మాట్లాడి ఆస్పత్రిలో కావలసిన ఎక్యుమెంట్స్ సిబ్బంది కొరత తదితరు అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా డాక్టర్ మీడియంబాబురావు మాట్లాడుతూ భద్రాచలం ఆసుపత్రి నాలుగు రాష్ట్రాల అంతర్రాష్ట్ర ఆసుపత్రిగా ఉన్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, ఛత్తీస్గడ్ ,తెలంగాణ, రాష్ట్ర నలుమూలల నుండి ముఖ్యంగా గిరిజన ప్రాంతమైనందున ఎక్కువ మంది గిరిజనులు పేదలు బలహీన వర్గాలకు సంబంధించిన వారు ఈ ఆసుపత్రికి వచ్చి వైద్య సేవలు పొందుతున్నారని అన్నారు. గతంలో ఈ హాస్పటల్ కేవలం 30 పడకలతో నిర్మించి ఉండగా ఆనాడు ఎమ్మెల్యేగా పనిచేసినటువంటి కుంజా బుజ్జి దానిని వంద పడకల ఆసుపత్రిగా రూపొందించారని ఆ తరువాత తాను ఎంపీగా పనిచేసిన కాలంలో తన నిధులతో ఐసీయూ బ్లాక్ నీ ఏర్పాటు చేయటం జరిగినదని 20 14 తర్వాత ఎమ్మెల్యేగా గెలుపొందినటువంటి సున్నం రాజయ్య పట్టుబట్టి 200 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేయించడం జరిగినదని గుర్తు చేశారు. భద్రాచలం ఏరియా హాస్పిటల్ అంటే రాష్ట్రంలోనే పేరు ప్రతిష్టలు గలదని అనేక అవార్డులు రివార్డులు తెచ్చుకుని మంచి పేరు ప్రతిష్టలు పొందిన ఈ హాస్పటల్లో నేడు ఉన్న పరిస్థితులు చూస్తే దయనీయంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆసుపత్రిలో ఉండవలసిన డాక్టర్లు 37 మందికి గాను కేవలం ఆరుగురు మాత్రమే ఉన్నారని సివిల్ సర్జన్లు అలాగే సర్జన్స్ 9 మంది గాను ముగ్గురే ఉన్నారని అలాగే ఇతర సిబ్బంది కూడా పూర్తిస్థాయిలో లేదని స్టాప్ నర్సులతోపాటు భాగాల్లో పనిచేసే స్టాప్ లేకపోవటం వల్ల అనేకమైనటువంటి పరికరాలు నిరుపయోగంగా పడి ఉన్నాయని అన్నారు. ఈ హాస్పిటల్ కి ప్రతిరోజు 500 మంది తగ్గకుండా ఓపి రోగులు వస్తుంటారని అలాగే నెలకు 1500 నుంచి 1600 మంది ఇన్ పేషెంట్లుగా ఉంటున్నారని పదిమంది ఐసీయూలో ఉండే అవకాశం ,ఎన్ఆర్సి సెంటర్, ఇతర ఎక్స్రే ల్యాబ్లు, అనేకమైనటువంటి సదుపాయాలు ఉన్నప్పటికీ తగిన శానిటరీ సిబ్బంది గాని పేషెంట్ కేర్ సిబ్బంది గానీ ఇతర విభాగాల్లో పనిచేసే స్పెషలిస్టు డాక్టర్ గాని లేకపోవడం వలన కేవలం ఓపి కి మాత్రమే పరిమితం అవుతున్నదని తెలిపారు. సరైన వైద్య సౌకర్యాలు లేకపోవడం వల్ల అనేకమంది ఇతర ప్రాంతాల ఆసుపత్రికి ,ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్ళటం జరుగుతున్నదని కావున ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే తెల్ల%శీ% వెంకటరావు ఎంపీ బలరాం నాయక్ ఈ ఆసుపత్రి పై దృష్టి పెట్టి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయాలని కోరారు. హాస్పిటల్ లో ఉన్న సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి మరియు తెలంగాణ వైద్య విధాన పరిషత్ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ దృష్టికి లేఖలు రాసి అనంతరం వారిని స్వయంగా కలిసి ఈ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని మీడియం బాబురావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు, వైవి రామారావు, పి సంతోష్ ,పట్టణ కమిటీ సభ్యులు, ధనకొండ రాఘవయ్య భూ పేందర్, మరియు రవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత సేవింగ్ బ్యాంక్స్ అకౌంట్స్ అందసిన ఎస్బిఐ బ్యాంక్



బోనకల్ ,మార్చి 10. నిజం చెపుతాం:బోనకల్ మండలం రావినూతల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు ఎస్బిఐ బోనకల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఉచితంగా సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్, బుక్స్ ను బ్రాంచ్ మేనేజర్ ఎం మల్లిక్, క్యాషియర్ హబీబ్ పాషా, విద్యార్థులకు అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఖాతాలు విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్ అవసరాలకు ఉపయోగపడతాయని తెలిపారు, ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది ఉపేందర్, హిందుజా, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అడవి పంది దాడిలో గాయపడిన గిరిజన యువకుడికి మెరుగైన వైద్య సౌకర్యం అందజేయాలి

**- ఐటిడిఏ పిఓ రాహుల్ కి వినతి పత్రం అందజేత**
**- సామాజిక కార్యకర్త నాగుల జ్యోతి**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మార్చి 10 నిజం చెపుతాం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం బుగ్గ ఖమ్మం తోగు చెందిన యువకుడు సూరిబాబు అడవిలో తునికిపండ్ల సేకరణకు వెళ్లి అడవి పంది దాడిలో తీవ్రంగా గాయపడిన మణుగూరు మండలం బుగ్గ గ్రామస్తుడు గిరిజన యువకుడు కొమరం సూరిబాబుకు ప్రభుత్వం మెరుగైన వైద్య సౌకర్యం అందజేయాలని తన ప్రాణాలను కాపాడాలని కోరుతూ మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త నాగుల జ్యోతి భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ సందర్భంగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ (ఐఏఎస్)కి వినతి పత్రం అందజేసినట్లు నాగుల జ్యోతి విలేకరులకు తెలిపారు. ప్రమాద సంఘటన తెలిసిన వెంటనే పిఓ ని కలిసి సమస్యను వివరించారని వారు కూడా సానుకూలంగా స్పందించారని ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్య సౌకర్యాలు అందుతున్నాయని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలియజేస్తూనే సూరిబాబుకు మెరుగైన వైద్యం అందేలా చూస్తామని భరోసా ఇచ్చారని ఆమె తెలిపారు.

# న్యాయ కళాశాల ఏర్పాటు కోసం...ఆదివాసి ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ప్రస్తావించాలి.. పాయం..



చర్ల మార్చి 10 (నిజం న్యూస్ ) 12వ తేదీ నుండి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఆదిమ జాతుల కోసం భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు కోసం ఆదివాసి ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ప్రస్తావించాలని గుండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ కోరారు చర్ల మండలంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం.వరప్రసాద్ అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశంలో పాయం. సత్యనారాయణ మాట్లాడుతూ 12 వ తారీకు నుండి జరిగే రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో, భద్రాచలం కేంద్రంగా ఏజెన్సీ న్యాయ కళాశాల మంజూరు కొరకు ఆదివాసి ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ప్రస్తావించాలని, ముఖ్యమంత్రి దృష్టికి యొక్క సమస్యలు తీసుకొని పోవాలని,ఎమ్మెల్యేలకు విజ్ఞప్తి చేశారు. ఆదివాసి ఎమ్మెల్యేలు ఆదివాసీల ఓట్ల అడగడమే కాదు, ఆదివాసులకు ఉపయోగపడే ఏ సమస్యనైనా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయే గురు తర బాధ్యత ఆదివాసి ఎమ్మెల్యేల పై ఉన్నదని,ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏజెన్సీ లో ఉన్నటువంటి ఆదివాసి నిరుద్యోగులు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక డిగ్రీలు,పీజీలు, టీటీసీ లు చదువుకొని ఇతర వ్యసనాలకు బానిసలై జీవితాల్ని ఆగం చేసుకుంటున్నారని. ఇలాంటి తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి సారించాలని, డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో చర్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం. వరప్రసాద్. పాయం. సన్నాసి. ఇర్ప. అరుణ్ కుమార్. నూప. సరోజినీ. కణితి. ఉషారాణి పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల కరపత్రాలను ఆవిష్కరించిన స్థానిక ఎమ్మెల్యే



భద్రాచలం మార్చి 10 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాకతీయ విశ్వవిద్యాలయ అనుబంధంతో, అటానమస్ జాతీయ స్థాయి గుర్తింపు పొందిన భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాబోయే తరాలకు ఉచిత విద్యను అందించాలని ఉద్దేశంతో కరపత్రాలను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా,,కె.జాన్ మిల్టన్,అధ్యాపకులు, మండల నాయకులు,మాజి ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ సభను విజయ వంతం చేయాలి

**- జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి -చిటకోరు సంపత్**



జనగామ జిల్లా లింగాల ఘనపూర్ మార్చి 10 (నిజం చెప్తాం): మార్చ్16వ తేదీన స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గనికి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఏనుమల రేవంత్ రెడ్డి రానున్నారు నియోజకవర్గం లో 800 కోట్ల రూపాయలతో పాలు అభివృద్ధి కార్యక్రమం పనులు లకు శంకుస్థాపన చేయనున్నారు కావున లింగాల గణపురం మండలం లోని అన్ని గ్రామాలలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆధ్వర్యంలో నిర్వహించె బహిరంగ సభకు కార్యకర్తలు,నాయకులు, ప్రజలు పాల్గొనలని జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చిటకోరు సంపత్ అన్పిలుపునిచ్చారు.

# వాస్తవాలు మాట్లాడితే అంత ఉలికెందుకు...

**- కాంగ్రెస్ పాలనలో సచివాలయం ముందు కాంట్రాక్టర్లు ఆందోళన చేసిన విషయం వాస్తవం కాదా...**
**- విమర్శించే ముందు స్థాయిని బట్టి విమర్శించడం నేర్చుకోవాలి**
**- ప్రకటన ఇచ్చిన కాంగ్రెస్ యువజన నాయకులు అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి...**



భద్రాచలం మార్చి 10 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కపై తాతామధు,అనుచిత వ్యాఖ్యలు చేశాడని పత్రికా ముఖంగా ఖండించిన కాంగ్రెస్ యువజన నాయకులు స్థాయి ని బట్టి మాట్లాడాలని బిఆర్ఎస్ యువజన అధ్యక్షులు మురాల డానియల్ ప్రదీప్ హితవు పలికారు.వాస్తవాలు తెలుసుకోకుండా వ్యాఖ్యలుచేయడం తెలియకుండా మాట్లాడటం తాత మధు నైజం కాదని అన్నారు.కాంగ్రెస్ పాలనలో కాంట్రాక్టర్లు సచివాలయం ముందు వారి బిల్లుల కోసం ఆందోళన చేసిన వాస్తవం కాదా.కాంగ్రెస్ పాలనలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉండి ప్రజలకు సంక్షేమ పథకాలు అందక 420 హామీలు అమలు చేయక ఇబ్బందులు పడుతూ అభివృధి ని పదేళ్లు వెనక్కినెట్టి పాత తెలంగాణ పరిస్థితిని తీసుకువచ్చింది నేటి కాంగ్రెస్ పాలన కాదా అన్నారు.. ప్రభుత్వంలో ఉన్నపుడు ప్రజల సమస్యలు పరిష్కరించాలి తప్ప.ప్రతిపక్ష నాయకుల పై అవాకులు చావాకులు పేలటం కరెక్ట్ కాదు అని అన్నారు.

# ఏఐతో విద్యాబోధన విద్యార్థుల పాలిట వరం

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మార్చి 10 :(నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాబీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ) తో విద్యాబోధన విద్యార్థుల కు వరంగా మారనున్నదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు సోమవారం బూర్గంపాడు మండలం అంజనాపురం ఎంపీపీఎస్ పాఠశాలల్లో ఏఐతో విద్యా బోధన తరగతులను కలెక్టర్ పరిశీలించారు విద్యార్థుల అభ్యాసన మరింత ఆకర్షణీయంగా,ఇంట్రాక్టివ్ గా నిర్వహించటానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెరుగ్గా సహకరిస్తుందన్నారు దీంతో విద్యార్థుల స్థాయిని అంచనా వేస్తూ అందుకు తగినట్లు అభ్యాస కృత్యాలు జనరేట్ చేయడంతో విద్యాభ్యాసం పట్ల పిల్లల్లో మరింత ఉత్సాహం పెంచేలా బోధన చేయవచ్చు అన్నారు విద్యార్థుల కంప్యూటర్ ల్యాబ్ లో కలెక్టర్ ముచ్చటిస్తూ చిన్నారులకు ఉత్సాహమే ప్రేరణగా ఆధారిత విద్యాబోధనను జిల్లాలో ప్రారంభించామన్నారు కనుక పిల్లలందరూ నిరంతరంగా ప్రతిరోజు కంప్యూటర్ ల్యాబ్ ను వినియోగించాలని అన్నారు బూర్గంపాడు మండలంలో అంజనాపురం, మొరంపల్లి బంజార, బూర్గంపాడు 2,నాగినేని ప్రోలు మరియు సారపాక లోని గాంధీనగర్ పాఠశాలలో ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఏఐ ఆధారిత బోధన లో భాగంగా మండలం నుంచి ఒక ఉపాధ్యాయుని హైదరాబాదుకు ఏఐ విద్యా బోధనలో శిక్షణకు పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు ఏఐ ఆధారిత విద్య బోధనలో ఉపాధ్యాయుల తీరును సంబంధిత ఎంఈఓ లు పర్యవేక్షిస్తూ కార్యక్రమాన్ని రోజువారీగా సమీక్షించాలని కలెక్టర్





ఆదేశించారుఅనంతరం కలెక్టర్ బూర్గంపాడు ఆశ్రమ పాఠశాల మరియు కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు సందర్భంగా కలెక్టర్ పాఠశాలల్లోని తరగతి గదులు,మరుగుదొడ్లు,కిషన్ షెడ్ పాఠశాల ఆవరణాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ తరగతి గదిలో విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధిస్తున్న విద్యా తరగతులను పరిశీలించారు తరగతి గదిలో విద్యార్థులకు పుస్తక పఠనంలో ఉన్న నైపుణ్యాన్ని హిందీ పాఠ్యపుస్తకాన్ని చదివించి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు విద్యార్థులతో మాట్లాడుతూవారికి గల ఆసక్తి పాఠశాలలో విద్యాబోధన, అమలు చేస్తున్న మెనూపై ఆరా తీశారు విద్యార్థులసంఖ్య,పాఠశాలలో రోజు వారి అమలు చేస్తున్న మెనూ ప్రకారం,లెసన్ ప్రణాళికలు, టాయిలెట్స్ నిర్వ హణలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో చదవటానికి వీలుగా అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలను బోధించాలని ఆదేశించారు అదేవిధంగా పాఠశాల ఆవరణలో నీరు నిల్వ లేకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కావలసిన ప్రణాళికలను రూపొందించి నివేదికలు అందజేయాలని అధికారులను ఆదేశించారుమొరంపల్లి బంజర్ లో నూతన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి కలెక్టర్ స్థల పరిశీలన చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మొరంపల్లి బంజరులో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ స్థాపనకు వేపల గడ్డ బస్టాండ్ సమీపంలో సూచించిన నాలుగు ఎకరాల భూమిని పరిశీలించి, సంతృప్తిని వ్యక్తం చేశారు స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు ఈ సందర్భంగా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రి భాయి పూలె వర్ధంతి...

**- నివాళులు అర్పించిన బారాస నేత**
**- పిట్టల నరేష్ ముదిరాజ్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చ్ 10 (నిజం చెబుతాం)బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు పిట్టల నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చిల్కానగర్ చౌరస్తాలో సావిత్రి భాయి పూలె వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చెసిన ఆమె చిత్రపటానికి స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది అనంతరం పిట్టల నరేష్ ముదిరాజ్ మాట్లాడుతూ సావిత్రి భాయి పూలె 1831 జనవరి 3న మహారాష్ట్ర లోని సతార జిల్లాలో ఒక రైతు కుటుంబంలో జన్మించిందని ఆమె భారతీయ సంఘ సంస్కర్తగా ఉపాధ్యాయినిగా రచయిత్రిగా సేవలందించారని ఆమె భర్త జ్యోతిరావు పూలె సహకారం తో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించారని కుల వ్యవస్థకు పితృస్వామ్యానికి మహిళా సకల హక్కుల కొసం పోరాటం చేసారని నూతన వ్యవస్థ కోసం ప్రాణాలు సైతం పణంగా పెట్టి పోరాటం చేసారని ఆమె ఆధునిక భారత దేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలని మానవ





హక్కుల గురించి సామాజి సమ్యస్యల గురించి స్త్రీలను చైతన్య పరచడానికి మహిళా సేవా మండల్ అనే మహిళా సంగాన్న స్థాపించి బాల్య వివాహాలకు మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడారని ఆమెను కొనియాడారు ఈ కార్యక్రమం లో స్థానిక బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జల్లి మోహన్ పల్లె నర్సింగ్ రావు గుడి ముధుసూధన్ రెడ్డి ఈరెల్లి రవీందర్ రెడ్డి కొంపల్లి రవీందర్ ముదిరాజ్ మాస శేఖర్ అకిటి బాల్ రెడ్డి వి బి నర్సింహా శనిగరం తిరుమలేష్ ఎడ్ల పరమేశ్వర్ మాటేటి కైలాసం ప్రతాప్ రెడ్డి గిరెడ్డి జనార్ధన్ రెడ్డి దాసరి సిద్దయ్య నిమ్మనగోటి యాదగిరి పోచయ్య సుందర్ ముస్క అశోక్ ముదిరాజ్ యువజన నాయకులు గంధమల్ల బాలరాజు కల్వల సంతోష్ పాలమాకుల సురేష్ యాసరేని నరేష్ ప్రజాపతి పొట్టోలు రాజు శ్యామ్ జిత్తు బర్తాకుల బాబు కల్వల సురేష్ ముదిరాజ్ దాచేపల్లి సాయికుమార్ యెల్లబోయిన ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే తో బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు...





**- జిల్లా పోలీసు కార్యాలయంలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ గారు**

జగిత్యాల, మార్చి 10 (నిజం చెపుతాం). ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారుని కి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు.బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రజావాణి ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి




జగిత్యాల, మార్చి 10 (నిజం చెపుతాం ).ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు ఎప్పటికప్పుడు పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 50 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో,అదనపు కలెక్టర్ బి, ఎస్ లత, ఆర్డీవోలు మధు సుధను, జివాకర్ రెడ్డి, శ్రీనివాస్ వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.జిల్లా పౌర సంబంధాల అధికారి,జగిత్యాల చే జారీ చేయనైనది.